వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 18, డిసెంబర్ 2024 16 పేజీలు

## బ్యాంకులు జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలి




16లో...

**ప్రాధాన్యత కలిగిన రంగాలకు రుణాలు మంజూరు చేయాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకులు తోడ్పాటును అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.

# చలి పంజా





**వేకువజామున చలిమంటలు**

**స్వెట్టర్లు, మంకీ క్యాపులకు పెరిగిన డిమాండ్**

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త: రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతుంది. చలి పంజా విసురుతుండడంతో జన జీవనానికి ఇబ్బందిగా మారింది. సాయంత్రం ఐదు గంటలవగానే చలి ప్రారంభమవుతుంది. రాత్రి వేళల్లో చలి తీవ్రమవుతుండడంతో జనం ఇళ్లకే పరిమితమవుతున్నారు. ద్విచక్రవాహనాలపై ప్రయాణం కూడా చేయలేని పరిస్థితి నెలకొంది. చలికి తోడు మంచు కురుస్తుండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. చలి తీవ్రతతో జనం జలుబు, జ్వరాల బారిన పడుతున్నారు. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరగడంతో విద్యుత్ వినియోగం కూడా తగ్గింది.

2లో..

# విద్యార్థుల ప్రాణాలతో ఎంపీడీవో చెలగాటం..?

**సీఎం కప్ క్రీడా పోటీలలో పాల్గొనడానికి బొలెరో వాహనంలో పంపిన ఎంపీడీవో**

**భద్రత లేని ప్రయాణంలో విద్యార్థులకు ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరని ప్రజల ప్రశ్న..?**



వాజేడు ప్రభాతవార్త: గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడానికి వాజేడు మండలం నుంచి జాకారం వెళ్లే విద్యార్థులకు వాహనాలు ఏర్పాటు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి వారి ప్రాణాలతో, బంగారు భవిష్యత్తుతో చలగాటమాడుతున్నట్టుగా కనిపిస్తుందని స్థానిక ప్రజలు అంటున్నారు.

2 లో..





16లో...

# గ్రామీణ యువత ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ**

వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడా ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించి ఒలింపిక్స్ లో పథకాలు సాధించాలనే లక్ష్యంతో సీఎం కప్‌ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు.

# ఫేసుబుక్ పరిచయం ప్రాణం తీసింది



వర్ధన్నపేట, ప్రభాతవార్త: ఆన్లైన్‌లో పరిచయమైన వ్యక్తి మాటలు నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోయి ప్రాణాల మీదకు తెచ్చుకున్న సంఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం బండౌతపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు ,సీఐ శ్రీనివాస్ రావు తెలిపిన వివరాల ప్రకారం బండౌతపురం గ్రామానికి చెందిన మరుపట్ల అనూక్ (24) అనే యువకుడికి వైజాగ్ కు చెందిన గురిజ నరేందర్ తో ఆన్లైన్ లో పరిచయం ఏర్పడింది.

2లో...






# విద్యార్థుల ప్రాణాలతో ఎంపీడీవో చెలగాటం..?

మొదటి పేజి తురువాయి..

భద్రత కలిగిన ప్యాసింజర్ వాహనంలో పంపాల్సిన విద్యార్థులను గూడ్స్ ట్రాన్సుపోర్టు కు ఉపయోగించే బొలెరో వాహనంలో 30 మంది విద్యార్థులను పంపిన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. అసలే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న రహదారిపై విద్యార్థులను క్షేమంగా తీసుకెళ్లి తీసుకురావాల్సిన బాధ్యత ఉన్న అధికారుల నిర్లక్షయ ధోరణితో... విద్యార్థులను క్రీడా పోటీలకు పంపామా.. లేదా.. అన్న ధోరణిలో గూడ్స్ వాహనాన్ని ఏర్పాటు చేసి బొలెరో వాహనంపై పంపడాన్ని మండల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో విజయను ప్రభాతవార్త వివరణ కోరగా నిధులు లేవని గ్రామస్తులు చందాలు ఇవ్వాలని వాపోయారు. బాధ్యతాయుతమైన అధికారి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమే కాకుండా పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు కనిపిస్తుందని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు.



# పంజా విసురుతున్న చలి

మొదటి పేజి తురువాయి..

బ్లాంకెట్స్ కూడా విపరీతంగా జనం కొనుగోలు చేస్తున్నారు. వేకువజామున చలి మంటలు వేసుకుంటున్నారు. డిసెంబర్ మాసంలోనే చలి తీవ్రంగా ఉండడంతో జనవరిలో మరింత పెరగనుందని జనం ఆందోళన చెందుతున్నారు. కూల్ వాటర్ తాగడం తగ్గించారు. లేని పక్షంలో జలుబు చేసి ఇబ్బందులు పాలు కాక తప్పదు. వాటర్ హీటర్లకు డిమాండ్ పెరిగింది. ప్రతి ఒక్కరు రెండు పూటలా వేడి నీళ్లతోనే స్నానం చేస్తున్నారు. దీంతో కొంత మేరకు విద్యుత్ వినియోగం పెరుగుతుంది. చన్నీళ్లతో స్నానం చేయాలంటే జలుబు, జ్వరాల బారిన పడుతున్న నేపథ్యంలో వేడి నీళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉదయం 10 గంటల వరకు చలి తీవ్రంగానే ఉంటుంది. తిరిగి సాయంత్రం ఐదు అవగానే చలి పెరుగుతుండడంతో చలి బారిన పడకుండా జనం చర్యలు తీసుకుంటున్నారు. పూరి గుడిసెల్లో, రేకుల ఇళ్లల్లో నివాసం ఉంటున్న వారు చలిని తట్టుకోలేక పోతున్నారు. డాబా ఇళ్లల్లో ఉంటున్న వారు మాత్రం కొంత మేరకు చలి నుండి ఉపశమనం పొందుతున్నారు. వేకువజామున కూడా ప్రయాణాలు చేయలేని పరిస్థితి నెలకొంది. మంచు కురుస్తుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరికి వచ్చే వరకు కనిపించడం లేదు. మున్ముందు మంచు మరింత కురిసే అవకాశం లేకపోలేదు. రాత్రి వేళల్లో రెండు, మూడు దుప్పట్లు కప్పుకుంటే తప్ప చలిని తట్టుకునే పరిస్థితి లేదు. ముఖ్యంగా వృద్దులు తీవ్ర చలికి తట్టుకోలేక పోతున్నారు. వాతావరణంలో మార్పు ఫలితంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో చలి తీవ్రమవుతుంది. ఏది ఏమైనప్పటికీ జనవరి మాసంలో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశ ం లేకపోలేదు.

## ఆత్మహత్యలకు కారణమవుతున్న విద్యాసంస్థలను రద్దుచేయాలి

**గార్ల, డిసెంబర్17 ప్రభాతవార్త:** వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలను రాష్ట్రవ్యాప్తంగా రద్దుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టాలని పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు హైదరాబాద్ హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నారాయణ స్కూల్ హాస్టల్‌లో 7వ తరగతి చదువుతున్న లోహిత్ అనే విద్యార్ధి పాఠశాల సిబ్బంది కారణంగానే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆరోపిస్తున్నా ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కనీస సౌకర్యాలు లేకుండా మార్కులు, ర్యాంకుల కోసం దనార్జనే ద్యేయంగా విద్యార్థులను మానసికంగా ఆందోళనలకు గురిచేస్తున్నారని, దీనిమూలంగానే ప్రతియేట ఎంతో మంది విద్యార్థులు చనిపోతున్నారని, ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలను రద్దుకు పూనుకోవాలని, అలాగే రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రవేటు విద్యాసంస్థలకు సంబందించిన హాస్టల్‌లలో ఫుడ్‌సేఫ్టి కమిటిలను వేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు అకాష్, నాగరాజు, సాయి, పవన్, తదితరులున్నారు.

# కొత్త చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నాలను విరమించుకోవాలి

**గార్ల, డిసెంబర్17 ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం పేరుతో చట్టాలను తీసుకరావడానికి చేస్తున్న ప్రయత్నాలను మోది ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి గుగులోత్ సక్రు డిమాండ్ చేశారు. స్థానిక పార్టికార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతు గతంలో కార్పోరేట్ వర్గాలకు అనుకూలంగా తీసుకవచ్చిన మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు డిల్లీకేంద్రంగా 16నెలల పాటు ఉద్యమం చేశారని, డిమాండ్ల పరిష్కారం కోసం చేసిన పోరాటంలో 600మంది రైతులు ఊపిరిపోగొట్టుకున్నారని, రైతాంగ ఉద్యమానికి ప్రధాని నరేంద్రమోడి బహిరంగంగానే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అన్నిరకాల పంటలకు మద్దతు ధరలు హామీ ఇచ్చి అమలుకు సంవత్సరాలు గడుస్తున్నా చర్యలు తీసుకోవడం లేదన్నారు. కార్పోరేట్ వర్గాలకు కోట్లాది రూపాయలు రాయితీలు, అప్పులను రద్దు చేస్తు వారికి ప్రయోజనం చేకూర్చుతున్నారని, కాని రైతుల రుణమాఫి చేయడానికి ప్రభుత్వంలో ఖజానా లేదని సాకుతో తప్పించుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులందరికి రుణాలను మాఫి చేయాలని, ఎటువంటి షరతులు లేకుండా కూలీచేసే ప్రతి పేదవాడికి 12వేల రూపాయలు ఇవ్వాలని, ఎటువంటి రాజకీయ పక్షపాతం లేకుండా ఇల్లులేని అర్హులైన ప్రతిపేదవాడికి ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి మట్టపల్లి వీరభద్రం, అద్యక్షులు మనోహర్, నాయకులు మాన్య, పివైఎల్ నాయకులు సిహెచ్ గణేష్, తదితరులున్నారు.



## ఫేస్బుక్ పరిచయం ప్రాణం తీసింది

మొదటి పేజి తురువాయి..



ఈ నేపథ్యంలో వీరిద్దరి మధ్య కొంత కాలంగా స్నేహం నడుస్తుంది. ఈ స్నేహం డబ్బులు ఇచ్చి పుచ్చుకునే వరకు వెళ్ళింది. ఈ తరుణంలో నరేందర్ అనే యువకుడు మృతుడు అనూక్ కు మాయ మాటలు చెప్పిరూ. 6 లక్షలు తీసుకున్నాడు. ఆ తర్వాత నుండి ఫోన్ లిఫ్ట్ చేయకుండా అనూక్ ను ఇబ్బంది పెట్టాడు. ఈ క్రమంలో తన బంధువులతో కలిసి నరేందర్ స్వస్థలమైన వైజాగ్ కు వెళ్లారు. అక్కడ అతని తల్లిదండ్రులకు జరిగిన విషయం చెప్పడంతో నాలుగు లక్షల రూపాయలు ఇచ్చి మిగతా డబ్బులు ఇస్తామని నరేందర్ మేనమామ ఒప్పుకున్నారు. ఈ డబ్బులు తీసుకున్న తర్వాత మళ్లీ వీరిద్దరి మధ్య స్నేహం అలాగే కొనసాగింది. ఈ తరుణంలో నరేందర్ మిగతా రెండు లక్షలు రూ.90,000 ఇస్తేనే మిగతా రెండు లక్షలు ఇస్తానని చెప్పడంతో ఈ నెల 13వ తేదీన ఫోన్ పే ద్వారా పంపించారు. ఆ మరుసటి నుండి ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో మనస్థాపానికి గురైన అనూక్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు బైక్ పై వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం కు తరలించి చికిత్స అందించారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతూ అనూక్ తుదిశ్వాస విడిచారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

## అశాస్త్రీయ సంఘటనలతో ఆందోళన చెందరాదు



**గార్ల, డిసెంబర్17 ప్రభాతవార్త:** క్షుద్రపూజలు, చేతబడి, బాణామతి తదితరవంటి అశాస్త్రీయ సంఘటనలను ప్రజలు నమ్మవద్దని, భయాందోళనలు చెందరాదని జనవిజ్ఞాన వేదిక మండల అద్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్ అన్నారు. మండల పరిధి చంద్రగిరి గ్రామ చౌరస్తాలో ఆదివారం రాత్రి జరిపిన క్షుద్రపూజల ఆనవాళ్ళను ఆయన పరిశీలించి తొలగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మనదేశం శాస్త్రసాంకేతిక రంగంలో ఎంతో అభివృద్ధిని సాధించి ముందడుగులో ఉందని, నేటి ఈయుగంలో క్షుద్రపూజలు, చేతబడి, బాణామతి వంటికి చోటులేదని ప్రజలు నమ్మవద్దని అన్నారు. శ్రమద్వారానే సంపదను సృష్టించుకుంటున్నామని, అంతేకాని మాయమంత్రాలతో సంపదను సృష్టించుకోలేమని ఇది మూఢనమ్మకమేనని, అనవసర అశాస్త్రీయ విషయాలను నమ్మి మనసును వికలాం చేసుకోవద్దని సలహా చేశారు. ద్రవ్యనిత్యత్వ నియమమం ప్రకారం ద్రవ్యాన్ని సృష్టించలేము, నాశనం చేయలేమని, మన ఆర్ధికస్థోమతను ఆసరా చేసుకొని గ్రామాలలో నమ్మించి ఆందోళనలకు గురిచేయడానికి పూనుకుంటారని, ప్రస్తుతం గ్రామాల్లో కూడ ప్రజలలో చైతన్యం ఉందని నమ్మడం లేదని సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్ధిక చేయూత

**గార్ల, డిసెంబర్17 ప్రభాతవార్త:** గార్లహమాలీ ముఠాలో పనిచేస్తు ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన డోర్నకల్‌కు చెందిన హమాలీ కార్మికుడు ఈర్లశ్రీను కుటుంబానికి సిఐటియు, సిపిఎం పార్టి ఆద్వర్యంలో ఆర్ధిక సహాయం అందించి చేయూతనందించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సిపిఎం గార్ల, డోర్నకల్ మండలాల కార్యదర్శులు అలవాల సత్యవతి, ఉప్పరి శ్రీనివాసరావు, సిఐటియు కార్యదర్శి దాసరి మల్లేశం, గార్ల మండల నాయకులు, హమాలీ మేస్త్రీల ఆద్వర్యంలో మృతుడి కుటుంబాన్ని కలుసుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి, కుటుంబానికి 16వేల రూపాయల నగదును అందించి అధైర్యపడొద్దని, ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు నవాబ్, వీరన్న, అంబటి వీరస్వామి, ఎస్. నాగరాజు, హమాలీ మేస్త్రీలు ఉప్పరి మల్లయ్య, దబ్బా ప్రవీణ్‌కుమార్, సర్వర్, తదితరులున్నారు.



# తెలంగాణలో లాఠీ రాజ్యం... లూటీ రాజ్యం సడుస్తుంది

## - బిఆర్ఎస్ పార్టీ నాయకులు

నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

తెలంగాణలో లాఠీ రాజ్యం లూటీ రాజ్యం నడుస్తుందని లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని ఓడీసీఎంస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ అన్నారు. మంగళవారం లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేశారు. నిరంకుశ అమానవీయ, అణిచివేత విదానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపిపిలు, కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...:** లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి మాట్లాడుతూ చెయ్యని తప్పునకు కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొండంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన నికృష్ణపు ప్రభుత్వం రేవంత్‌రెడ్డిని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి అప్రజాస్వామికంగా కేసులు పెట్టి వారిని థర్డ్ డిగ్రీ ట్రార్చర్‌కు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోటిలింగచారి,



ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీ, తాజీ మాజీ ఎంపిపి సునీత, ప్రవీణ్, వైస్ ఎంపిపి శ్రీలత, శ్రీనివాస్, యువ నాయకులు రవి, చిన్న, ఎంపిటిసిలు, క్లస్టర్ ఇంచార్జులు, మాజీ సర్పంచ్‌లు మాజీ ప్రజా ప్రతినిధులు, పలు విభాగాల నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....:** పంట భూముల్లో ఆరుగాలం కష్టపడే రైతన్నలకు బేడీలు వేయటం అమానుషమని బిఆర్ఎస్ యువనాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. లగుచర్ల ఘటనలో లాఠీ చార్జి చేయడమే గాక రైతులకు బేడీలు వేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదిష్టానం, మాజీ ఎమ్మెల్యే ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు గతంలో ఎప్పుడు జరుగలేదన్నారు. బంద్ ప్రీతితో పరిశ్రమల పేరు చెప్పి పేదల భూములను లాక్కుంటున్నారన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యమంటున్న ప్రభుత్వం రైతులకు చేసిందేమి లేదన్నారు. ఇప్పటికైనా ఇలాంటి వాటికి ముగింపు పలికి రైతుల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి కోఆప్షన్ ఎండి.రఫి, గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్‌గౌడ్, మొగిలి కేశవరెడ్డి, రవి, దేవ్‌సింగ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....:** కొడంగల్ నియోజకవర్గంలో లగచర్ల గ్రామంలో రైతులను అరెస్టు చేసి బేడీలు వేసిన సందర్భంగా మండలంలోని వెంకటాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు, డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వలాభం కోసం ఫార్మసిటిని నిర్మించడానికి రైతుల భూములను నిర్బందంగా లాక్కొని రైతులకు సంకెళ్లు వేసి థార్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలకు గురిచేసిన తీరును నిరసిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఊరటి రవి, శంకర్, జంగిలి రవి, రఘు, గోర్కటి రాజ్‌కుమార్, యుగేందర్, బండి జగన్నాథం, నాంపెల్లి సుధాకర్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో...:** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతుల అరెస్టును నిరసిస్తూ ప్రభుత్వ మొండి వైఖరిగా నిరసగా రైతుల మీద అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ నెక్కొండ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, కొమ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, జే.రమేష్, తాటిపల్లి శివకుమార్, దొనికెల సారంగపాని, తోట సాంబయ్య, కారింగుల సురేష్, దాసరి శ్రీనివాస్, గై.శోభన్, శ్రీనాథన్, వాగ్య, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలో సేవా దృక్పథంతో ప్రథమ చికిత్సలో భాగంగా వైద్య సేవలు అందిస్తూ ప్రజా సేవకు అంకితమైన గ్రామీణ ఆదర్శ వైద్యులపై అనవసరంగా దాడులు కొనసాగిస్తూన్న ఎన్ఎంసి, టిజిఎంసీలకు నిరసనగా ఈ నెల 19 గురువారం రాష్ట్ర రాజదాని హైదరాబాదు ఇందిరమ్మ పార్కులో ఛలో హైదరాబాద్ మహాగర్జన కార్యక్రమాన్ని ఆర్ఎంపిపిఎంపీ కుటుంబ సభ్యులు విజయవంతం చేయాలని ఆ సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు తాడబోయిన స్వామినాథన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం ఆర్ఎంపి, పీఎంపీ సంఘం మండల అధ్యక్షుడు ఊట్కూరు చక్రపాణి



అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వామినాథన్ మాట్లాడుతూ వందల సంవత్సరాల కాలం నుండి ప్రజా సేవ పరమావధిగా ప్రథమ చికిత్స పేరుతో వైద్యాన్ని నిర్వహించి ప్రజల ప్రాణాలు కాపాడుతున్న ఆర్ఎంపి, పీఎంపీ వైద్యులపై ఇటీవల ఎన్ఎంసి అధికారుల ఆదేశాల మేరకు టీజీఎంసి అధికారుల దాడులు నిర్వహించి కేసు నమోదు చేయడం బాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు నిలిపివేయడంతో పాటు ఆర్ఎంపి, పీఎంపీ వైద్యుల సేవలను గుర్తించి వారితో ప్రభుత్వం ద్వారా వైద్య సేవలు అందించే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ దాడులకు నిరసనగా ఈ నెల 19న హైదరాబాద్‌లో జరిగే ఆర్ఎంపి, పిఎంపి సింహ గర్జన మహాసభను మండలంలోని అన్ని గ్రామాల ఆర్ఎంపి, పీఎంపీ సింహ గర్జన మహాసభను మండలంలని అన్ని గ్రామాల ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జంగిలి రాజు, కోశాధికారి శుభానుద్దీన్, డివిజన్ కమిటీ సభ్యులు మండల కమటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో బీజేపీదే ఘనవిజయం

బచ్చన్నపేట, డిసెంబరు17 ప్రభాతవార్త :

స్థానిక ఎన్నికలలో బిజెపిదే ఘనవిజయంబిజెపి మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి అన్నారు. మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు సుమారుగా 6000 చిల్లర చేసి జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడ రమేష్ కు అందించడం జరిగింది ఇంకా సభ్యత్వాలు జరుగుతున్నాయి రాబోయే కాలంలో స్థానిక ఎన్నికలలో బిజెపి దే ఘనవిజయం. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి, చౌడ రమేష్, దేవర ఎల్లయ్య, సీనియర్ నాయకుల కురెళ్ళ వెంకటరెడ్డి, చంద్రమోళి పాల్గొనడం జరిగింది.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

## -మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతి

నల్లబెల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందిస్తామని నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు ఇంటింటి సర్వే అధికారులు నిర్వహిస్తున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయి. గ్రామాల్లోకి వచ్చే సర్వే అధికారులకు సహకరించి దరఖాస్తుదారులందరు అధికారుల వద్ద ఉన్న యాప్‌లో వారి వివరాలను నమోదు చేయించుకోగలరని కోరారు. రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని నల్లబెల్లి మండల పక్షానా తెలియజేస్తున్నామన్నారు అలాగే సర్వే అధికారులు ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించి గ్రామాల్లో ఏర్పాటు చేసిని ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్వే అధికారులతో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాలోతు మోహన్, నాయకులు జిల్లా మునీందర్, నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, రుద్రగూడెం అధ్యక్షులు అజ్మీర తిరుపతి, నారక్కపేట వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, నాయకులు చిట్యాల ఉపేందర్‌రెడ్డి, మామిండ్ల ఐలయ్య, బైకారి కోటి, మాలోతు ప్రతాప్‌సింగ్, ఆవుల ఐలయ్య, సిద్దురి ప్రభాకర్ పాల్గొన్నారు.

# సూర్యపేటతండాలో క్రిస్మస్ క్యారెల్స్ వేడుకలు

చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని సూర్యపేటతండాలో సోమవారం రాత్రి క్రిస్మస్ క్యారెల్స్ వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. పాస్ట్రేట్ చైర్మన్ రెవ. ఇనుగాల.సహోదర్ ఆధ్వర్యంలో క్రైస్తవ భక్తులు క్యాండిల్స్ వెలిగించి క్రిస్మస్ శుభములు గ్రామ ప్రజలకు తెలియజేశారు. క్రిస్మస్ గీతాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాస్ట్రేట్ చైర్మన్ క్రీస్తు సందేశాన్ని అందించారు. ప్రతి ఒక్కరు తమ తోటివారి పట్ల దయ, కరుణ, ప్రేమతో మెలగాలని, సన్మార్గంలో నడిచి చెడును విడనాడాలన్నారు. వరంగల్ గ్రూప్ సెక్రటరి ఆకుల అశోక్‌గౌడ్, అమ్మగారు స్వప్న, లావణ్య, పాస్ట్రేట్ సెక్రటరి గోపు శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ అండ్ ఇవాంజలిజమ్ సెక్రటరి గట్ల రవీందర్, యూత్ సెక్రటరీ గట్ల హానూక్, ట్రెజరర్ శంకేసి రంజిత్, స్త్రీల మైత్రి ట్రెజరర్ ఆకుల సుభాషిణి, మద్రి రమేష్, సుభద్ర, అభినయ, భద్రు, నాగు, జయరాం, శ్రీను, దేవేందర్, ఈర్య, అభిలాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ మున్సిపాలిటీ ఏర్పాటుకు మద్దతు

నెక్కొండ, డిసెంబర్ 17, ప్రభాతవార్త

నెక్కొండ మున్సిపాలిటీ ఏర్పాటుకు గుండ్రపల్లి, అమీన్‌పేట గ్రామస్తులు మంగళవారం మద్దతు తెలిపి ఏకగ్రీవ తీర్మాణం చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు మండల అధికారులు, ఎంపిడివో ప్రవీణ్, ఎంపివో సునీల్‌కుమార్‌ల ఆధ్వర్యలో ప్రజల అభిప్రాయాలను స్వీకరించగా చాలా మంది ఇరు గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మాణానికి మద్దుతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేందర్, సెక్రటరీ సదానందం, ప్రియాకం, రవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

-సిఐ నాగార్జున రావు,

ఎస్సై మ్యాక అభినవ్

-ముగిసిన మండల

స్థాయి షటిల్ టోర్నమెంట్

కాటారం, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)

కాటారం మండలకేంద్రంలోని సువిద్య హైస్కూల్ ఛైర్మన్ కొట్టె శ్రీశైలం ఆధ్వర్యంలో మంల స్థాయి షటిల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. టోర్నమెంట్‌లో 60మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం జరిగిన ఫైనల్ మ్యాచ్‌కి ముఖ్య అతిథులుగా కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి పూతల సమ్మయ్య, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్ జరుగబోయే ముందు కాటారం సీఐ నాగార్జున రావుతో క్రీడాకారులను పరిచయం చేపించారు. నిర్వాహకులు కొట్టె శ్రీశైలం, ఆర్గనైజింగ్ ఆత్మకూరి కుమార్ ఆధ్వర్యంలో




ఫైనల్ మ్యాచ్‌ని వీక్షించిన కాటారం పోలీసు అధికారులు, క్రీడాకారులు, క్రీడా అభిమానులు, రాజకీయ నాయకులు, మాజీ ప్రతినిధులు వీక్షించారు. ఫైనల్ మ్యాచ్ ముగింపు సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా మండల స్థాయి షటిల్ టోర్నమెంట్ నిర్వహించిన సువిద్య హైస్కూల్ ఛైర్మన్ కొట్టె శ్రీశైలంని అభినందించారు. యువత గంజాయి, ఆల్కహాల్‌కి దూరంగా ఉండాలని, చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలుపొందిన జట్లను అభినందిస్తూ ఓడిన టీంలు భవిష్యత్తుల్లో గెలవాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..షటిల్ క్రీడలు ప్రారంభం రోజున క్రీడలకు సంబంధించిన పలు సమస్యలను శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కాటారంకు చెందిన కామిడి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా బెస్ట్ ప్లేయర్ అవార్డు(మెరుగు వరుణ్)కు రూ.1500నగదును అందజేశారు. టోర్నమెంట్ విజయవంతం కావడానికి ఆర్గనైజేషన్ చేసిన గడ్డం కొమురయ్య యాదవ్, ఆత్మకూరి యాదవ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు నగదుతోపాటు షీల్డ్స్ ను అందజేశారు. ప్రథమ బహుమతి ఊదరి ఉదయ్, మంత్రి ప్రవీణ్, ద్వితీయ బహుమతి జోడు శ్రీనివాస్, దుంపల నవీన్‌లు అందుకున్నట్లు తెలిపారు.

## గంజాయి సేవించిన అమ్మిన కఠిన చర్యలు తప్పవు

-కాటారం ఎస్సై మ్యాక అభినవ్

-గంజాయిపై యువతకు కౌన్సిలింగ్ నిర్వహణ

కాటారం, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)



గంజాయి నియంత్రణలో భాగంగా గత కొంతకాలంగా కాటారం పరిధిలో వివిధ గంజాయి కేసుల్లో సంబంధం ఉన్న యువకులతో పాటు మరికొంతమంది యువతను మంగళవారం కాటారం ఎస్సై మ్యాక అభినవ్ కౌన్సిలింగ్ నిర్వహించారు. గంజాయి గురించి తమరికి ఎటువంటి సమాచారం అందిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామాల్లో యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. గంజాయి విక్రయించిన, సేవించిన చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. వారిపై షీట్స్ ఓపెన్ చేయబడతాయని కావున యువకులు గంజాయి అమ్మడం, సేవించడం చేయరాదన్నారు. నిరంతరం గంజాయిపై ప్రత్యేక నిఘా ఉంచామని ఎస్సై అభినవ్ హెచ్చరించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మహదేవపూర్, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)

మహదేవపూర్ మండలం బెగులూర్ గ్రామానికి చెందిన పొట్లపెల్లి మధునయ్య(34) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మహదేవపూర్ పోలీసులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. మధునయ్య తమ్ముడు పొట్లపెల్లి రామచంద్రం 3నెలల క్రితం అనారోగ్య కారణాలతో చనిపోగా అప్పటి నుండి మధునయ్య తన తమ్ముడిని గుర్తు చేసుకుంటూ అతను లేకుండా ఎలా జీవించాలంటూ బాధపడుతుండేవాడని తెలిపారు. ఈక్రమంలో మద్యానికి బానిసై మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన ఇంటి వెనక పందిరికి ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య పొట్లపెల్లి మహేశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సకాలంలో పూర్తి చేయాలి

-డిఎల్‌పిఓ వీర భద్రయ్య

-జాదరావుపేట గ్రామ పంచాయతీ తనిఖీ

కాటారం, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సకాలంలో పూర్తి చేయాలని డిఎల్‌పిఓ వీర భద్రయ్య అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని జాదరావుపేట గ్రామ పంచాయతీని మంగళవారం డిఎల్‌పిఓ వీర భద్రయ్య తనిఖీ చేశారు. పల్లె ప్రగతి పనులను పరిశీలించి రాకర్డులను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు విరివిగా చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌ని ఆదేశించారు.




## సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

-డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణా రెడ్డి

మహాముత్తారం, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)

సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పి.రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.తిరుపతి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. గత 10రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకై ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. కేజీబీవి పాఠశాలలో చాలీచాలనీ జీతాలతో ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, వారు రెసిడెన్షియల్ విధానంలో పని చేయుచున్నప్పటికీ అరకొర జీతం చెల్లించడం జరుగుతుందని అన్నారు. వారికి రెగ్యూలర్ ఉపాధ్యాయుల యొక్క కనీస వేతనాన్ని చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించడమే కాకుండా, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, హాస్టల్ నిర్వహణ ప్రత్యేకంగా వార్డెన్‌లను నియమించాలన్నారు. ఎంఆర్‌సిలో పని చేయుచున్న సీఆర్పీలకు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్‌లకు కూడా మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలన్నారు. చాలకాలంగా పేరుకుపోయి ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలు విడుదల చేయాలని, పిఆర్‌సి అమలుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా గురుకులాల్లో అందిస్తున్న విధంగా పుష్టికరమైన, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని కోరారు. అదేవిధంగా సంవత్సరాల తరబడి పేరుపోయిన ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపించాలని కోరారు. పనిచేయుచున్న సర్వీస్ పర్సన్ యొక్క వేతనాలను విడుదల చేయాలని వారు కోరారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

-డిసిఓ వాల్య నాయక్

కాటారం, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)



మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన కొత్తపల్లి, గారేపల్లి, ధన్వాడ, శంకరాంపల్లి కొనుగోలు కేంద్రాలను మంగళవారం డిసిఓ వాల్య నాయక్, సివిల్ సప్లై డిఎం రాములు తనిఖీ చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సిఈఓ ఎడ్ల సతీష్‌ని, సెంటర్ ఇంచార్జ్‌లను ఆదేశించారు. ఈకార్యక్రమంలో సంబంధిత సెంటర్‌ల పరిధిలోని రైతులు, తదితరులు ఉన్నారు.

## ప్రైవేట్ రూంలో రిజిస్ట్రేషన్‌లను చేసిన తహశీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

-బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి

పలిమెల, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)




ప్రైవేట్ రూంలో రిజిస్ట్రేషన్‌లు చేసిన తహశీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని పలిమెల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి మంగళవారం అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..అమ్మినవారి కొన్నవారి పేర్లను బహిర్గతం చేయాలన్నారు. మొఖా మీద ఉన్న రైతులకు పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులను కలుపుకొని ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదం

బస్సు లారీ మధ్య లో ఇరుక్కున్న బైకర్

వ్యక్తికి తీవ్ర గాయాలు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 17, (ప్రభాతవార్త):

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గణేశా చౌక్ వద్ద మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, బస్సుల మధ్యలో ఒక బైకు ఇరుక్కుంది. మక్బూద్ అనే వాహనదారుడు చౌక్ సమీపంలో లారీ, బస్సుల మధ్య నుంచి క్రాస్ చేస్తుండగా ప్రమాదం జరిగింది. ఇందులో బైకు నుజ్జునుజ్జయ్యింది. అయితే బైకర్ మక్బూద్ చిన్నచిన్న గాయాలతో భయపడటం విశేషం. ప్రస్తుతం అతడు పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.



## బూత్ కమిటీలు పార్టీకి పట్టుకొమ్మలు.

*శాయంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

:మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాప్ ను మండల అధ్యక్షులు గడ్డం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నికల రిటర్న్ అధికారి కడగంచి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీలను 20వ తారీకు వరకు పూర్తి చేయాలని అన్నారు.బూత్ అధ్యక్షులు పార్టీకి పట్టుకొమ్మ లాంటి వారిని పేర్కొన్నారు. బూతు కమిటీలు ఏర్పడిన తర్వాతనే మండల కమిటీలు ,జిల్లా కమిటీ వెయ్యాలని అభిప్రాయపడ్డారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సభ్యత్వ జిల్లా ప్రముఖు జాన్నే మొగిలి, జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి,ఉప్పు రాజు, కానుగుల నాగరాజు



మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ,సీనియర్ నాయకులు వనం దేవరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, బసాని నవీన్, మేకల సుమన్, కోమటి రాజశేఖర్ ,కదారి చంద్రమోళి పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## సైడ్ డ్రైనేజీ లు నిర్మించాలి

*శాయంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త:*



రోడ్డు నిర్మించి, సంవత్సరం గడిచినా పాలకులు, అధికారులకు డ్రైనేజీలు నిర్మించాలనే ఆలోచన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి డి. తిరుపతి అన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శాయంపేట మండల కేంద్రంలో స్థానిక సమస్యల పై సర్వే నిర్వహించారు. అనంతరం ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ శాయంపేట నుండి ఆత్మకూరుకు వెళ్లే రహదారి వెంట సైడ్ డ్రైనేజీలు లేక మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి డ్రైనేజీ కాలువ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మించి, సంవత్సరం గడిచినా పాలకులు, అధికారులకు డ్రైనేజీలు నిర్మించాలనే ఆలోచన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లలో నుండి వచ్చే వ్యర్థపు, మురికి నీరు రోడ్డుపైనే ప్రవహించడం వల్ల దోమలు, ఈగలు ఇండ్లలోకి రావడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారులు ప్రజల సమస్యను పై స్పందించి డ్రైనేజీ నిర్మించాలని వెల్లడించారు.కాలనీ వాసులకు కనీసం తాగు నీరు లేకపోవడం దౌర్భాగ్యమని ,.ఈ కార్యక్రమంలో చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు అభి, ఉమేష్ లు పాల్గొన్నారు.

## వరంగల్ టు డిపోలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ బస్సులు

### బస్సుల ఆపరేషన్ లో భాగంగా వరంగల్ టు డిపోలో ఎన్పీడీసీఎల్ నుండి 33 కెవి పవర్ సప్లై రిలీజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఖుస్రో షా ఖాన్

*డిసెంబర్ 17 ప్రభాతవార్త బాలసముద్రం :*

కాలుష్య రహిత బస్సుల ఆపరేషన్ లో భాగంగా మంగళవారం వరంగల్ టు డిపోలో ఎన్ పి డి సి ఎల్ నుండి 33 కెవి పవర్ సప్లై రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి జి ఎస్ ఆర్ టి సి కరీం నగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఖుస్రో షా ఖాన్ పాల్గొని ప్రారంభించారు. పొల్యూషన్ తగ్గించుట కొరకు కాలుష్య రహిత బస్సులను హైదరాబాద్, కరీంనగర్ రీజియన్ లలో ప్రారంభించామని వరంగల్ రీజియన్ లో కూడా 112 బస్సులు రాబోతున్నాయని అందులో తొలి విడత 34 బస్సులతో త్వరలో ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ బస్సులు ప్రయాణికులకు మంచి సౌకర్యంగా ఉంటుందని వీటిలో ఎక్స్ప్రెస్ డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులు ఉన్నాయని తెలియజేశారు. ఎక్స్ప్రెస్



బస్సులలో ఆధార్ కార్డుతో మహిళలకు ఉచిత ప్రయాణం కూడా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయ భాను డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) మాధవరావు, ఈ ఈ భాస్కర్, వరంగల్ టు డిపో మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న, వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్ రావు, హనుమకొండ డిపో మేనేజర్ శ్రీ ధం ఓసింగ్, స్వామి, రవీందర్, బి వి రావు, వరంగల్ టూ డిపో అసిస్టెంట్ మేనేజర్ జోష్న, ఎం.ఎఫ్ అమల, వరంగల్ వన్ డిపో ఎం ఎఫ్ శ్రీనివాస్, దక్షిణ మండల విద్యుత్ కంపెనీ ఎస్ ఈ వెంకటరమణ, ఆపరేషన్ అండ్ కమర్షియల్ మీటరింగ్ యూనిట్ నుండి ఉన్నతాధికారులు మరియు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు విద్యుత్ చార్జీలను సకాలంలో చెల్లించాలి.

*శాయంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

:శాయంపేట మండలంలోని రైతులంతా తమ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సర్వీస్ ఛార్జీలను సకాలంలో చెల్లించాలని విద్యుత్ శాఖ ఏఈ చందూలాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వీస్ ఛార్జ్ ఏడాదికి రూ. 360 ఉంటుందని పేర్కొన్నారు. ఈ సర్వీస్ చార్జీలను డిసెంబర్ నెలాఖరులోపు చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని రైతులను కోరారు.

## లఘుచర్ల ఘటనపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

*డిసెంబర్ 17, ప్రభాతవార్త బాలసముద్రం*

:భారాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారకరామారావు గారి ఆదేశాల మేరకు దాస్యం వినయ్ భాస్కర్ మాజీ చీఫ్ విప్ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో..... లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ... హనుమకొండలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ రైతు వ్యతిరేకి కాంగ్రెస్ దేశానికి అన్నం పెట్టే రైతన్నలను అరెస్టు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు బంద్ చేశారు. సగం మంది కి కూడా రుణమాఫీ చేయకుండానే రుణమాఫీ పూర్తయింది అన్నారు. వరి ధాన్యానికి బోనస్ బోగస్ అయింది, సాగు సాయానికి ఎగనామం పెట్టేశారు, ఫార్మాసిటీ అన్నారు.... రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. మా భూములు ఇవ్వబోమన్న రైతులను అరెస్టు చేశారు, రైతులకు బేడీలు వేయడం అమానుషం, 35 రోజులుగా రైతులను జైలులో ఉంచడం... కాంగ్రెస్ రాక్షస పాలనకు నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల భూములను గుంజుకోవాలని లాక్కోవాలని చూస్తోంది, కేసీఆర్ గారి హయాంలో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగింది. కేవలం రైతుబంధు ద్వారానే దాదాపు 80000 కోట్లు రైతుల అకౌంట్లోకి



నేరుగా వేయడం జరిగింది, రైతు రుణమాఫీ చేయడం జరిగింది, రైతు కొనుగోళ్లను రైతుల కల్లాల వద్దనే ఏర్పాటు చేయడం జరిగింది. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయ అధికారులను నియమించడం, ఎరువులు మందులు, అందుబాటులో ఉండే చూడడం... నకిలీ విత్తనాల నివారణ చర్యలు చేపట్టడం జరిగింది, రైతుకు సాగునీరు అందించేందుకు కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, అంటే అనేక ప్రాజెక్టులను కట్టి రైతులకు రెండు పంటలకు నీరు అందించడం జరిగింది. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ని అందించడం జరిగింది, తెలంగాణ ఏర్పడే నాటికి అరవై లక్షల క్వింటల్ లు ఉన్న వరి ధాన్యం దిగుమతిని మూడు కోట్ల క్వింటాళ్లకు పెంచి అన్నపూర్ణగా మార్చడం జరిగింది, బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం పండుగ అయింది... నేడు కాంగ్రెస్ హయాంలో దండగవుతుంది అని అన్నారు.

## హనుమకొండ జిల్లాకు రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం)డిసెంబర్ 17:*

ఈనెల, 1416 డిసెంబర్ 2024 మధ్య ఆదిలాబాద్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెకుముకి బాలల సైన్స్ ఫెస్టివల్లో హనుమకొండ జిల్లా ఈ క్రిందిబహుమతులను గెలుచుకుంది. ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం వర్గం: రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ధర్మసాగర్ ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం వర్గం :రాష్ట్ర స్థాయి ఆరవ బహుమతి శ్రీభీ, పీచర, అలాగే ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం రెసిడెన్షియల్ వర్గంలో రాష్ట్ర స్థాయి ఐదవ బహుమతి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయం (గిటిళీజూళిళీరిద )మడికొం! అని ప్రొఫెసర్ కె లక్ష్మారెడ్డి, రాష్ట్ర కన్వీనర్ చెకుముకి సైన్స్ సంబరాలు తెలియజేశారు. విద్యార్థులు మరియు మార్గదర్శక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు అభినందనీయులని ఆయన అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లు చెకుముకి సైన్స్ మాస పత్రిక చందా దారులుగా చేరాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జె వి వి హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాజీపేట పురుషోత్తం రామంచ భిక్షపతి, జె వి వి బాధ్యులు వకులాభరణం శ్రీనివాస్, ధర్మ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం కార్మికుల అరెస్ట్

*డిసెంబర్ 17, ప్రభాతవార్త సుబేదారి*

:మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా రెండో రోజు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తూ వంటావార్పు కు సిద్ధమైన కార్మికులను సుబేదారి సీఐ తన సిబ్బందితో వచ్చి అరెస్టు చేశారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, సిఐటియు జిందాబాద్, మా సమస్యలను పరిష్కరించాలి, ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి అంటూ కలెక్టరేట్ నుండి సుబేదార్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా కార్మికులు వచ్చారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ నిడిగొండ రజిత.. మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. వేతనాలు పెంచకుండా అరెస్టులతోటి కార్మికుల యొక్క పోరాటాన్ని అనచలేరని ఈ అసెంబ్లీ సమావేశాల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం పెంచాలని వారు డిమాండ్ చేశారు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని సంవత్సరానికి నాలుగు జతల యూనిఫార్మ్స్ అందించాలని, మెనూ చార్జీలను పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పేద బడుగు బలహీన వర్గాల కార్మికులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అప్పులు తీసుకువచ్చి వంట చేసి పెడుతున్న ప్రభుత్వము సకాలంలో బకాయిలు చెల్లించడం లేదని తక్షణమే పెండింగ్ బకాయి లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు వ్యక్తిగత పూచికత్తుపై అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి సమ్మక్క జి శాంత రాధా శ్రీలత మంజుల కవిత కొమురన్న ప్రేమలతలతో పాటు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతుల పక్షాన పోరాటం చేస్తాం.

*శాయంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త:*

లగచర్లలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని పోరాటాలు మాకు కొత్తేం కాదని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కొమ్ముల శివ మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించిన ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులపై అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని విడుదల చేయాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మైలారం గ్రామ మాజీ సర్పంచ్ అరికెళ్ల వీరయ్య, కుతాటి రమేష్,పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి,నమిత బాజీ అశోక్,అర్జల ఆదిరెడ్డి, రియాజ్ పాల్గొన్నారు.

# స్వ శక్తితోనే క్రీడలలో రాణించాలి

## క్రీడలతో పూర్తి ఆరోగ్యం

## ప్రతి ఒక్కరూ గొప్ప క్రీడాకారులుగా ఎదగాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.






**ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** విద్యార్థినీ, విద్యార్థులు గ్రామస్థాయి క్రీడల నుండి జాతీయస్థాయి క్రీడల వరకు ఎదగాలని, స్వశక్తితోనే క్రీడలలో రాణించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా క్రీడల అధికారి తుల రవితో కలిసి సీఎం కప్ 2024 జిల్లా స్థాయి క్రీడలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కలెక్టర్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలలో రాణించినప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరికి డబ్బే ప్రధానం కాదని ఆరోగ్యం ముఖ్యమని, క్రీడా నైపుణ్యం స్వంత శక్తితో వస్తుందని అన్నారు. గ్రామస్థాయి, మండల స్థాయి క్రీడలలో రాణించి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా యంత్రాంగం మంచి గుర్తింపు నిస్తుందని తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ, హ్యాండ్ బాల్, అథ్లెటిక్, యోగ , కిక్ బాక్సింగ్ క్రీడల్లో పాల్గొంటున్నారని, వారికి ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. క్రీడాకారుల కోసం ఎంత ఖర్చయినా వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని, క్రీడాకారులు పదిమందికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రతిభ కనపరచి జిల్లా స్థాయికి వచ్చిన క్రీడాకారులు అదే ఉత్సాహంతో ఇక్కడ నుండి రాష్ట్ర స్థాయి కి వెళ్లలని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ క్రీడాల వల్ల దేహదారుధ్యం, క్రమశిక్షణ ఏర్పడుతుందను, ఈ క్రీడాలు అందరు ఉత్సాహంగా పాల్గొన్నరని, క్రీడలో గెలుపు ఓటమిలు సహజం ఓడినా వాళ్ల కుంగి పోకుండా గెలుపు కై ముందుకు సాగాలన్నా రు. సీఎం కప్ మన జిల్లా కి వచ్చేలా మిగతా క్రీడాకారులతో పోటీ పడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడాకుల అశోక్, ఎంపీ డి ఓ లు, పి టి లు, 9 మండలాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు నిర్బంధాలతో దళితుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు

## రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్

## రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్



**ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** రెండవ విడత దళిత బంధు నిధుల సాధన్య ధ్యేయంగా ఈరోజు చలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజాభవన్ దగ్గర తమ నిరసనలను తెలియజేస్తున్న రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోకిల మహేష్ రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్ మరియు వివిధ జిల్లాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా కోకిల మహేష్, మడికొండ రమేష్ మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా రెండో విడత దళిత బంధు నిధుల కోసం శాంతియుతంగా కార్యక్రమాలు చేస్తుంటే ప్రభుత్వం చూసి చూడనట్లు దళితులు అంటే అసలు పట్టించే లేనట్లు వ్యవహరించడంతోటే ఈరోజు చలో ప్రజాభవన్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. .ఇకనైనా ఈ అసెంబ్లీ సమావేశాల్లో రెండో విడత దళిత బందులు నిధులు విడుదల చేసి అలాగే అంబేద్కర్ పథకాన్ని ప్రారంభించకపోతే త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దళిత బంధు లబ్ధిదారులు మరియు దళిత సంఘాల నాయకులు అందరితో కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. దళితుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క గారు ఇదేనా మీకు దళితులంటే ఉన్నటువంటి ప్రేమ అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, ముందస్తు బైండోవర్లు, ఇలా రాష్ట్రంలో దళిత జాతిని అనుగదొక్కాలని చూస్తే చావు డబ్బులతో గ్రామాల్లోకి స్వాగతం పలికే రోజు వస్తుందని హెచ్చరించారు.ఈ అసెంబ్లీ సమావేశాల్లో దళిత బంధు నిధులు విడుదల చేసి దళితులకు న్యాయం చేయకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దళితుల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.అన్ని అరెస్టులు చేసిన మహాత్మాస్చర్యం దెబ్బతినదని దళిత పులుల్ల త్వరలోనే గర్జిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారు దర్శనాల సంజీవ రాష్ట్ర నాయకులు పల్లె పంగు నాగరాజు, ఆరెంధుల కుమారస్వామి, ఎనగందుల మొగిలి, పోతేపాక లింగన్న, లంకె పల్లి నాగార్జున, బాణాల రాంబాబు, కుమ్మరి వెంకన్న, గుండె శ్యాం, గోదా శంకర్, శశికళ, మాతంగి శేఖర్ ,ఆరే సైదులు, బలుగూరి ప్రభాకర్, మచ్చ పాపులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త,

ప్రభుత్వం ప్రజా పాలన అంటూనే..ప్రజల భూములను అక్రమంగా లాక్కునే ప్రయత్నం చేయడం అన్యాయం అని మండల బిఅర్ఎస్ నాయకులు ఆరోపించారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా లగచర్ల భూసేకరణ బాధితులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని పత్రికా ప్రకటనలో తెలిపారు.లగచర్ల రైతాంగానికి న్యాయం చేయాలని రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఅర్ఎస్ నాయకులు మాట్లాడారు.ఫార్మాసిటీ కోసం హైదరాబాద్ శివారు ప్రాంతంలో కేసీఆర్ ప్రభుత్వంలో 14000 ఎకరాలు సేకరించినట్లు నాయకులు తెలిపారు. ప్రభుత్వం ఇప్పుడు ఆ భూమిని కాదని గిరిజన రైతాంగం సాగు చేసు కుంటున్నా భూములపై ప్రభుత్వం కన్ను పడిందని విమర్శించారు.కొడంగల్ నియోజక వర్గంలో ముఖ్యమంత్రి సొంత ఫార్మసిటీ కోసం రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కుని ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటన లో పేర్కొన్నారు.రైతాంగానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని తెలియజేశారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు 600 అబద్దాలతో గద్దెనెక్కిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతులకు మొండి చెయి చూపించిందని విమర్శించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని రైతులకు పదిహేను వేల రూపాయల రైతుబంధు ఏ రైతు ఎకౌంట్లో పడ్డాయో చూపించాలని ప్రశ్నించారు.సంగారెడ్డి జిల్లా జైల్లో ఉన్న రైతులను తక్షణమే విడుదల చేయాలని గిరిజన పేద రైతాంగం పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు ,బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి దర్ర దామోదర్,సీనియర్ నాయకులు చిడెం రవికుమార్,బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, ముదుంబా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, జాగర శాంతమూర్తి యాదవ్, జానకమ్మ, జక్కుల సమ్మయ్య, గడ్డం వివేక్, మాజీ వార్డు సభ్యులు కిరణ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీను, కొప్పుల వినోద్, బద్ది ఆదినారాయణ, ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త



# మల్లంపల్లి శ్రీనగర్ బై పాస్ రోడ్డును బీటీ రోడ్డుగా ఏర్పాటు చేయాలి

## ఎంసీపీఐ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య



**ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని మల్లంపల్లి హైస్కూల్ సమీపంలో నుండి శ్రీనగర్ బై పాస్ రోడ్డుకు వెళ్లే రోడ్డు పరిస్థితి దుర్భరంగా ఉందని ఎంసీసీఐ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య ప్రభుత్వాని కోరారు. ఈ బైపాస్ రోడ్డు సుమారు 5 కిలోమీటర్లు దూరం ఉంటుందని, రోడ్డు గుంతలమయమైన రవాణకు యోగ్యంగా లేదని ఆయన తెలిపారు. ఈ రహదారి గుండా మల్లంపల్లి వైకుంఠధామం, పెద్దపల్లి రైతులు, రైస్ మిల్లుకు రైతులు, శ్రీనగర్ బై పాస్ రోడ్డు వరకు ప్రజలు పోతారని ఆయన పేర్కొన్నారు. అలాగే రామచంద్రాపూర్ గ్రామం తో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, రైతులు బైపాస్ రోడ్డు వెంట మల్లంపల్లి గ్రామానికి వస్తారని, ఈ రహదారి వెంట వస్తే ప్రజలకు దూరం తగ్గుతుందని చంద్రయ్య తెలిపారు.

# రైతుల చేతులకు బేడీలు వేయడం ఏమైనా చర్య

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించిన టిఆర్ఎస్ నాయకులు

## రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధి ప్రసాదించాలి

## టిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్



**ములుగు, డిసెంబర్ 16, తర్వాత వార్త :** బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు గారి ఆదేశానుసరం ములుగు మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ గారు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సద్బుద్ధి ప్రసాదించా లని రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్. అంబేద్కర్ గారికి వినతి పత్రం అందించి న్నారు. ఈ కార్యక్రమం లో గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్ గారు మడతనపల్లి మోహన్ గారు గడ్డమిది భాస్కర్ గారు బుల్లెట్ ఓదెలు గారు మోరే రాజన్న గారు కవ్వంపల్లి బాబు ములుగు జిల్లా నాయకులు జన్నారపు శ్రీను పసుల కార్తీక్ అనుముల సురేష్ గారు పూర్ణ గారు పెద్ద అంకుస్ గారు మెకానిక్ అంకుస్ గడ్డం భద్రయ్య గారు నగేష్ లింగమూర్తి గణేష్ చొక్కయ్య చిట్యాల వెంకన్న ఇనుముల మహేందర్ గ్యారంపల్లి మహేందర్ చుక్క గట్టయ్య నాజర్ విరబోయిన మహేందర్ జెరుపాతుల పైడి మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిని జాతరకు ముస్తాబు

**పనులపై దృష్టిపెట్టిన ఎండోమెంట్ అధికారులు**
**దగ్గరపడుతున్నందునఈసారి ముందస్తు పనులు**
**తాగునీళ్లు, విద్యుత్ లైట్లు ఏర్పాటుచేస్తె బాగుండును**
**పైబరుకూడకొత్తదివేస్తె భక్తులకు నీడఉండును**



**తాడ్వాయి ప్రభాతవార్త డిశంబర్ 17** లక్షలాది మంది భక్తులు ఎదురు చూస్తున్న మిని మేడానికి ముస్తాబు అయినట్లుగ ఎండో మెంట్ అధికారులు పనులపై దృష్టిపెట్టారు. గద్దెలపక్కనెగల క్యూలైడ్లపై చలువ పందిళ్లను వేయించారు. భక్తులువస్తె చలువ పందిళ్లకింద నీడకు ఉండవచ్చును. ఊరిలోని సమ్మక్క గుడి, కన్నెపెల్లిలోని సారలమ్మగుడులను అలం కరించు టకు పనులపైదృస్టిపెట్టారు



గతంలోకంటె ఈసారిమినిజాతరకు దేవాదాయ శాఖ అధికారులు ముందుగానె కదిలారు. గద్దెలచుట్టు, గద్దెల ఆవరన విస్తరించెది, కాటేజిల మర్మత్తులు పనులు ప్రారంబం చేయ నున్నట్లు తెలుస్తుంది. భక్తులు రోజు,రోజుకు పెరగడంతొ గద్దెలు, ఐటిడీఏ క్యాంపు కార్యాలయం విడిదిగృహలు కళ్యాణకట్టలను పరశీలించడం మొత్తానికి పనులను సమాయత్తంచేస్తూ, మినిజాతరకు పనులను ముస్తాబుచేస్తున్నారు. అదేవిదంగ పూజారుల సలహ,సూచనులతొ చిలకలగుట్టరోడ్డు, గేటువాగులో పారిశుద్ధ్య పనులు చేయిస్తె అదికారులు ఎవరైనసందర్శిస్తె బాగుండదని అంటున్నారు. మిగతాశాఖల అదికారులు కూడ పనులపైదృష్టి పెడితె పనులుముందుగ పూర్యయితాయని భక్తులకు సౌకర్యంగ ఉంటుంది. కన్నెపెల్లిలొకూడ ఎండొమెంట్ అదికారులు లైట్లఎర్పాటు చేస్తె చీకటిలేకుండా ఉంటుంది. గతంలొకూడ లైట్లుగుడివరకే పెట్టారు. గుడినుంచి ఊరిచివరిదాక వెలుతురు వచ్చేవిదంగా హైమస్ లైట్లను ఎర్పాటు చేయాలని, గ్రామస్తులు, పూజారులు, భక్తులు కోరుతున్నారు. సమ్మక్కదేవత కొలువుదీరిన గ్రామంలొ ఏవిధంగ మినిజాతరకు ఏర్పాట్లు చేస్తున్నారొ అదేవిదంగ కన్నెపెల్లిలో కూడ ఏర్పాట్లుచేయలి. మినిజాతర సమీపిస్తుంది మంత్రిసీతక్క కూడ శాశ్వతపనులు చేపట్టెందుకు దృష్టిపెట్టారు శాశ్వతపనులైతె మహజాతరకు దోహదపడతాయని నిశ్చయించారు. అందుకోసధమె నిదధులను ముందుగా ప్రభుత్వం మంజూరిచేసె విధంగ కృషిచేశారు. ప్రణాళిక ప్రకారంగా పనులుచేపడుతు పనులుముస్తాబుకు చర్యలుచేపట్టారు

## బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్ఛార్జిగా జనగాం కేశవరావు నియామకం

**వాజేడు ప్రభాత వార్త :**



బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్ఛార్జిగా జనగాం కేశవరావు నియమితులైననారు. భద్రాచలం పట్టణ కేంద్రంలోనీ బహుజన సమాజ్ పార్టీ (తీళీశి) భద్రాచలం నియోజకవర్గం కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గం సాయి సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ హాజరయ్యారు ఈ సందర్భంగా కొండ చరన్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జిగా వాజేడు మండలం గణపురం గ్రామానికి చెందిన జనగాం కేశవరావు గారిని అధికారికంగా పార్టీ నియమించడం జరిగిందని తెలిపారు బహుజన జాతి అభివృద్ధి కోసం అనగారిన వర్గాల ప్రజలకు రాజకీయ అధికారం సాధన కోసం జరిగే ఉద్యమానికి కేశవరావు గారు సోషల్ మీడియా ద్వారా చేసి కృషి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈసందర్భంగా జనగాం కేశవరావు గారు మాట్లాడుతూ సమాజంలోని



ప్రజలకు సమాచారం అందించడంలో సోషల్ మీడియా ఛాంపియన్ గా ఉందని అన్నారు ప్రస్తుతం పని చేయడం ఎంత ముఖ్యమో ఆ చేసిన పనిని ప్రజల కు చేరవ చేయడం ప్రచారం చేయడం అనేది కూడా అంతే ముఖ్యమని అన్నారు బహుజనుల ప్రయోజనం కోసం జరిగే ప్రతి పని ప్రజల వద్దకు చేరాలని కృషి చేస్తా అన్నారు ప్రస్తుత రాజకీయ పార్టీల విధానాలు దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉన్నాయనీ ప్రజావ్యతిరేక విధానాలే మంచి విధానాలన్నట్లు గొప్పలుగా ప్రచారం చేసుకుంటున్నారు కాబట్టి ప్రజా శ్రేయస్సు అయినటువంటి ప్రజాభివృద్ధిని కోరుకునేటువంటి బహుజన విధానం బహుజన వాదం న్యాయమైన వాధం అని కచ్చితంగా ప్రజల్లో వెళ్ళవలసిన అవసరం ఉందని అన్నారు సోషల్ మీడియా ద్వారా బహుజన వాదం భద్రాద్రి గడ్డ మొత్తం వ్యాప్తి చేస్తాం అని అన్నారు బహుజన రాజ్యాధికారం దిశగా రాజకీయాలను అభివృద్ధి చేస్తాం అన్ని అన్నారు భవిష్యత్తులో అన్ని మండలాలకు సోషల్ మీడియా బాధ్యులను నియమిస్తామని తెలిపారు

## సీతక్కప్రోత్సాహంతోనె పల్లెల్లోరోడ్లు

**మండల వ్యాప్తంగా రెండుప్రాంతాల్లో రోడ్లఅభివృద్ధి**
**శతాబ్దాల కళ నెరవేరిందని ప్రజలుహర్షం**
**పల్లెల్లో అభివృద్ధికిప్రభుత్వంపెద్దపీట**

**తాడ్వాయిప్రభాతవార్త(డిశంబర్)17** పల్లెల్లోరొడ్లనిర్మాణం చేపట్టి రోడ్లఅభివృద్ధికి పెద్దపీటవేసింది. మంత్రి సీతక్క ప్రోత్సాహంతోనె మండలంలో రెండుఏరియలలొ ఎనిమిది గ్రామాలకు శాశ్వతంగా రోడ్లను నిర్మిస్తున్నారు. మేడారారం, ఊరట్టం, కనెన్నెపెల్లి నుంచి సారలమ్మ దేవతను మహజాతరకు



మేడారంకు తీసుకవస్తారు. సరైనరోడ్డు లైట్లవెలుతురు లేకఇబ్బందులు పడుతున్నారు. దీన్నిదుష్టిలొ పెట్టుకుని ఊరట్టంస్తూపం నుంచికన్నెపెల్లి ఊరిలోకి రోడ్డు నిర్మాణం చేపట్టుతున్నారు. అదేవిదంగా ఎన్నోఏండ్లతరబడి రోడ్డుపాడై గుంతలుపడ్డాయి కాటాపురం, భూపతిపురం, పంబాపురం, సింగారం గ్రామాలకు శాశ్వతంగ కోట్లాదిరూపాయలతో రోడ్లు నిర్మాణం చేపట్టారు. దీంతొ గ్రామాలప్రజలకు ఇబ్బందులు తీరిపోయయి.మండల కాంగ్రెసు పార్టినాయకులు కాటాపురం కాంగ్రేసునాయకులు, అటుమేడారం కాంగ్రేసు నాయకులు గ్రామాలలో అభివృద్దిపనులు చేస్తున్నారు. ఎన్నోఏండ్లుగ రోడ్లులేక పలుగ్రామాల ప్రజలు విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడేది. ఈరోడ్లనిర్మాణంతొ మంచిరవాణ సౌకర్యంకలిగిందని ఆనందపడుతున్నారు. పేదలఅభివృద్ధిపైమంత్రి సీతక్కదృష్టిపెట్టిపనులు చేపట్టెందుకు చర్యలుతీసుకోవడం ప్రజలు హర్షిస్తున్నారు.కొత్తగనిర్మించిన రోడ్లుచాలాకాలం దాకఉంటాయి. ప్రజలకు కావలసిన అవసరాలలొ రోడ్లుఒకబాగ అయినందువలన దృష్టిపెట్టి నిర్మించారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతలకు రక్షణ కరువు

**రైతుల చేతులకు బేడీలు వేయడం హే య మైన చ ర్య**
**అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బి ఆర్ఎస్ నాయకులు.**

ప్రభాతవార్త :ఏటూరు నాగారం :కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతలకు రక్షణ కరువు అయిందని రైతుల చేతులకు బేడీలు వేయడం హే య మైన చర్య అని రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సబ్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ బి ఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల భూములను లాక్కునే ప్రయత్నం చేయడం అవివేకమని విమర్శించారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు లగచర్ల భూ సేకరణ బాధితులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారన్నారు కార్యక్రమంలో ౖ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి రామ్ నర్స య్యబట్టు రమేష్ కిరణ్ గండేపల్లినరసయ్య తదితరులు పాల్గొన్నారు






## వసతి గృహాల సంక్షేమ అధికారుల సమస్యలు పరిష్కరించాలి

**ములుగు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన టీఎన్జీవోస్ కార్యదర్శి మేడి చైతన్య**



**ములుగు, డిసెంబర్ 16, తర్వాత వార్త :** టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు గారి ఆదేశానుసారం జిల్లా కార్యదర్శి మేడి చైతన్య గారి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహ అధికారులతో ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టీఎస్, జిల్లా బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ సిహెచ్ రవీందర్ రెడ్డి గారిని మరియు జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ బి . లక్ష్మణ్ నాయక్ గారిని కలిసి వసతి గృహ సంక్షేమ అధికారుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న లక్షలాదిమంది బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పౌష్టికాహారం తో కూడిన ఆహారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కొత్త మెనూను స్వాగతిస్తునన్నామని , సంక్షేమ వసతి గృహాల బలోపేతానికి బీజం పడిన నేపథ్యంలో వసతి గృహ సంక్షేమ అధికారులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించాలని కలెక్టర్ ను కోరడం జరిగింది ప్రభుత్వం ఇచ్చిన కొత్త మెనూ ప్రకారం ఎన్ని గ్రాములు, ఎంత ధర తెలియకుండా రోజువారి మెనూ అమలు చేయడం అసాధ్యం అన్నారు. కొత్త మెనూలోని వస్తువులన్నీ టెండర్ ద్వారా సరపరా చేయాలని, మెనుకు తగినట్టు వంట పాత్రలను సమకూర్చాలని కలెక్టర్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్సీ, ఎస్టీ బీసీ వసతిగృహ సంక్షేమ అధికారులు శ్రీమతి కె సరిత, జి ప్రశాంత్, రంగారావు ,చక్రవర్తి, మానస రేణుక, శ్రీలత, ఓదెమ్మ, నాగరాజు, గంగు నాయక్, హీరులాల్ ,సతీష్, బ్రహ్మచారి, కుమారస్వామి, ప్రతాప్, రవి, మొదలగువారు పాల్గొన్నారు.

## కుమ్మరులు హస్తకళ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**హస్తకళల డిజైనర్, అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్**



**ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** కుమ్మరులు కుండల తయారీలో వివిధ రకాల డిజైన్లను హస్తకళలను పెంపొందించుకోవాలని ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, డిజైనర్ రాజేష్ అన్నారు. ములుగు జిల్లా కుమ్మళ్ళ సంఘం కమ్యూనిటీ హాలులో జిల్లా గౌరవ అధ్యక్షులు ఆషాడం దేవేందర్ ప్రజాపతి ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ హస్తకళలు డిపార్ట్మెంట్ ద్వారా కుమ్మర్ల వృత్తిదారులకు శిక్షణ కార్యక్రమం కల్పించుట కొరకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి హస్తకళల డిపార్ట్మెంట్ నుంచి వచ్చే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెల్ పూరి రాజకుమార్, సలహాదారు ధర్మారావు, ఉపాధ్యక్షులు విజయేందర్ రమేష్ కుమార్, మహిళా అధ్యక్షురాలు మల్లక్క, మండలాధ్యక్షులు వెంకన్న గణేష్, నాయకులు రాజు, బిక్షపతి, శంకర్, రవి, నరేష్, వృత్తిదారులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చాంపియన్‌షిప్ ట్రోఫీ క్రీడలకు పకడ్బందీ ఏర్పాట్లు

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,డిసెంబర్17,(ప్రభాతవార్త):*

ముఖ్యమంత్రి చాంపియన్‌షిప్ ట్రోఫీ క్రీడల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్‌టోప్పో, కె.వీర బ్రహ్మచారి, డిఎస్పి తిరుపతిరావులతో కలసి వారు మాట్లాడుతూ ఈ నెల 19 నుండి 21వరకు జిల్లాస్థాయి సిఎం కప్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకోసం జిల్లాలోని పాఠశాలలు, గ్రామస్థాయిలో యువతి, యువకులు రిజిస్టర్ చేసుకొని మండల స్థాయి నుండి క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతిభ కనబర్చిన వారు ఈ నెల 19నుండి జిల్లాకేంద్రంలోని ఎన్.ఆర్.స్టేడియంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని క్రీడాకారులు వినియోగించుకోవాలన్నారు. క్రీడలు జరిగే ప్రదేశంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలసి పనిచేసి సిఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు కృష్ణవేణి, జిల్లా క్రీడల అధికారి జ్యోతి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నర్సింహ స్వామి, జెడ్పి సీఈవో పురుషోత్తం, డియంహెచ్‌వో మురళీధర్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# గతంలో భూకబ్జా ఇప్పుడు భూమి పూజ

## అజాంజాహి మిల్లు కార్మిక భవన స్థలం జోలికొస్తే ఊరుకోం ఉద్యమిస్తాం

## ఇదేనా ప్రజలు కోరుకున్న మార్పు

## బిజెపి రాష్ట్ర నేత ఎర్రబెల్లి ప్రదీప్ రావు

*వరంగల్ క్రైమ్, డిసెంబర్ 17,(ప్రభాతవార్త*

తెలంగాణ ముఖ్యమంత్రి హైడ్రా పేరుతో పేద ప్రజల పొట్ట కొడుతుంటే వరంగల్ లో జిల్లా మంత్రి 3000 మంది కార్మికులు రక్తం చెమట గా మార్చి నిర్మించుకున్న భవన స్థలం యొక్క కబ్జాను సమర్ధిస్తూ వారి పొట్టగొడుతున్నారు. ఇదేనా వరంగల్ ప్రజలు మిమ్ముల్ని నమ్మి ఓటేసిన వారు కోరుకున్న మార్పు అని బిజెపి రాష్ట్ర నేత ఎర్రబెల్లి ప్రదీప్ రావు విలేకరుల సమావేశంలో మండిపడ్డారు. అజాం జాహి మిల్లు కార్మిక భవన స్థలం కబ్జాను ఖండిస్తూ కూల్చిన స్థలాన్ని పరిశీలించిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. అనంతరం విలేకరుల సమావేశంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ వరంగల్ కార్మికుల సభలు సమావేశాలకు గత 75 సంవత్సరాలుగా ఉపయోగపడ్డ ఈ అజాంజాహి మిల్లు కార్మిక భవన స్థలం కబ్జాకు గురి కావడం చాలా బాధాకరమని అజాంజాహి మిల్లు కార్మిక భవన ప్రాంగణంలో సోమవారం వాణిజ్య భవన సముదాయానికి భూమి పూజ జరిగింది. నగరంలో ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త ఓంనమఃశ్శివాయ ఆధ్వర్యంలో నిర్వహించిన వాణిజ్య భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ముఖ్యఅతిథిగా హాజరు కావడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అప్పటి పాలకులు కబ్జాల ఆరోపణలు ఎదుర్కొంటే అందులో కార్మికుల భవనం కబ్జాకు గురి అయితే అప్పుడు మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు వారికి అండగా ఉంటామని నమ్మబలికి ఇప్పుడు కబ్జాలకు పాల్పడ్డ వ్యక్తుల చెంతనే చేరి ఏకంగా ఆ భవన నిర్మాణానికి దగ్గరుండి భూమి పూజలో పాల్గొనడం ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్మికులు పైసా పైసా కూడబెట్టి 75 సంవత్సరాలు క్రితం నిర్మించుకున్న కార్మిక భవనాన్ని కూల్చి కమర్షియల్ కాంప్లెక్స్ కట్టడాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక భవన పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ పక్షాన కార్మికులకు కార్మిక సంఘాలను ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రకటించారు. కోట్లు విలువచేసే ఈ కార్మిక భవన స్థలాన్ని గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే సహాయంతో కబ్జా చేసి ఇప్పుడు కొనుగోలు చేసానని అంటున్న ప్రముఖ బట్టల వ్యాపారవేత్త ఇప్పటికైనా మంచి మనసుతో ఆ స్థలాన్ని తిరిగి కార్మికుల సంక్షేమ భవనం కోసం ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వర రావు, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ జిల్లా అధ్యక్షులు వంగల సమ్మిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, బాకం హరి శంకర్, తాబేటి వెంకట్ గౌడ్, సిద్ధం నరేష్, కనుకుంట్ల రంజిత్, కందిమల్ల మహేష్, రఘునా రెడ్డి, కొమాకుల నాగరాజు తదితర బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.



# రైతు భీమా డబ్బులు కాజేసిన ఏఈఓ..!

## -నిరక్ష్యరాస్యతను ఆసరా చేసుకొని 5లక్షల స్వాహా

*కురవి,డిసెంబర్17,(ప్రభాతవార్త):*



వ్యవసాయాధారిత రైతు కుటుంబం నిరక్ష్యరాస్యతను ఆసరా చేసుకొని ఎఈవో రైతు భీమా నగదు రూ.5లక్షలు స్వహా చేసిన ఘటన మండలంలోని గుండ్రాతిమడుగు గేటుతండాలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం గుండ్రాతిమడుగు గ్రామం గేటుకు తండాకు చెందిన రైతు ఈ యేడాది జూన్‌లో మరణించగా నామినిగా ఉన్న తన భార్య బానోత్ హిరాని రైతుభీమా కోసం ధరఖాస్తు చేసుకుంది. అక్టోబర్ 10న రైతుభీమా రూ.5లక్షలు హిరాని ఖాతాలో జమ అయ్యాయి. జమ అయిన విషయం తనకు తెలియకపోవడంతో తన నిరక్ష్యరాస్యతను ఆసరా చేసుకొని ఎఈవో బానోత్ కళ్యాణ్ కొన్నిసంతకాలు చేస్తే డబ్బులు చేతికి వస్తాయని నమ్మించి చెక్కుపై సంతకం చేయించుకున్నాడు. అక్టోబర్ 19న ఎఈవో తన ఖాతాలోకి డబ్బును బదిలీ చేయించుకున్నాడు. దీనిపై ఎఈవోను బాధితురాలు ప్రశ్నించగా వారం రోజుల్లో డబ్బు తీసుకో అంటూ తన ఖాతా చెక్కును ఇచ్చాడు. చెక్కుతో బ్యాంకుకు వెళ్లగా ఖాతాలో డబ్బులు లేకపోవడంతో చెక్‌బౌన్స్ అయిందని దీంతో బాధితురాలు కురవి పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

**-ఎఈవో కళ్యాణ్ వివరణ:**

రైతు చనిపోయిన విషయం వాస్తవమేనని నామినిగా ఉన్న హిరాని ఖాతాలో 5లక్షలు ప్రభుత్వం జమచేశారని, వారితో ఉన్న సాన్నిహిత్యంతో వారితో మాట్లాడి రూ.5లక్షలు అప్పుగా తీసుకోవడం జరిగిందన్నారు. అయితే రెండు రోజుల్లో ఇచ్చే ఖరారు ఉండగా డబ్బులు అరెంజ్ కాకపోవడంతో బుధవారం ఇస్తానని హామి ఇచ్చి అందుకు నా సొంత ఖాతాకు చెందిన చెక్కును జమానత్‌గా ఇవ్వడం జరిగిందన్నారు. హిరాని కుటుంబ సభ్యుల నుండి అప్పుగా తీసుకున్న రూ.5లక్షలు వారంరోజుల్లో తిరిగి ఇస్తానని తెలిపారు.

# కిరాణా షాప్ లపై టాస్క్ ఫోర్స్ దాడులు

## పొగాకు నిషేధిత పదార్థాలు పట్టివేత

*భీమదేవరపల్లి డిసెంబర్ 17 (ప్రభాతవార్త):*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లోనికి షాపులపై టాస్క్ ఫోర్స్



దాడులు నిర్వహించారు. మంగళవారం రోజున ముల్కనూర్ ఎస్సై సాయిబాబా ఆధ్వర్యంలో బల్లు రమేష్ బివిడి కిరాణంలో 42 800 విలువ కలిగిన పొగాకు నిషేధిత పదార్థాలను శనిగరపు వేణు, తిరుమల కిరాణం షాపు లో 33 500 విలువ కలిగిన దాడులలో స్వాధీన పరుచుకొని వీరిద్దరిపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. పొగాకు నిషేధ పదార్థాలను అమ్మిన సరఫరా చేసిన చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ ఈ దాడులలో ఎస్ఐ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# ఆటోలో మర్చిపోయిన బ్యాగ్ ను సి సి కెమెరా ద్వారా గుర్తించిన పోలీసులు

*నడికూడ, డిసెంబర్ 17,(ప్రభాతవార్త :*

నడికుడా మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి రిలీఫ్ హాస్పిటల్ కి వెళ్లి తిరిగి నర్సక్కపల్లి గ్రామానికి ఆటోలో బయలుదేరి రాగా పరకాలలో బ్యాగు మర్చిపోయి ఆటో దిగినాడు. ఆ తర్వాత ఆటో వెళ్లిపోగా అతడు తన బ్యాగ్ ఆటోలో ఉన్నట్లు గుర్తించి పరకాల పోలీసు వారిని సంప్రదించగా పరకాల పోలీసు వారు సీసీ కెమెరాలను ఉపయోగించి ఆటోను ట్రేస్ చేసి ఆ ఆటోలో ఉన్న బ్యాగును అందులో ఉన్న 30,000 రూపాయల నగదు, విలువైన పత్రాలను బాధితునికి తిరిగి అప్పజెప్పడం జరిగింది. ఈ సందర్భంగా రాజు పరకాల పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపాడు



# రెండు రోజుల పాటు నీటి సరఫరా బంద్

*ధర్మసాగర్ డిసెంబర్ 17 (ప్రభాతవార్త):*

ధర్మసాగర్ 60 ఎం ఎల్ డి వద్ద కొనసాగుతున్న నిర్వహణ పనులుధర్మసాగర్ 60 ఎంఎల్ డి వద్ద నిర్వహణ పనులు కొనసాగుతున్న దృష్ట్యా రెండు రోజులపాటు (బుధ గురు)వారాల్లో నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు బల్దియా ఈఈ శ్రీరామోజు శ్రీనివాస్ నేడోక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పరిధిలోని ప్రాంతాలైన రాంపూర్ మడికొండ కడిపికొండ బట్టుపల్లి, కరీమాబాద్, ఉర్సు, శంభునిపేట, శివనగర్, రంగశాయిపేట, ఖిలా వరంగల్, మామునూరు, నాయుడు పెట్రోల్ పంపు ప్రాంతం, తిమ్మాపూర్, నక్కలపల్లి, రాంగోపాల్ పూర్, సింగారం, దూ ఎ్కుంట, వసంతపూర్ ప్రాంతాల్లో రెండు రోజులపాటు నీటి సరఫరా ఉం దదని కావున అట్టి ప్రాంత ప్రజలు గమనించి సహకరించాలని ఈ ఈ కోరారు.

## దొరికిన చరవాణిని పోలీసు అప్పగించిన యాకూబ్

*వరంగల్ క్రైమ్, డిసెంబర్ 17,(ప్రభాతవార్త*

వరంగల్ నగరంలోని 39 వ డివిజన్ కు చెందిన వ్యక్తి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. అదే డివిజన్ కు చెందిన కొండా వీరాభిమాని ఎండి యాకూబ్ బైక్ పై వెళ్తుండగా మొబైల్ ఫోన్ తనకు దొరికింది. వెంటనే యాకూబ్ మానవత్వంతో ఆ ఫోన్ ను స్థానిక మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో అప్ప జెప్పారు. పోలీస్ సిబ్బంది ఆ ఫోన్ ఎవరిదో తెలుసుకొని వారిని స్టేషన్ కి పిలిపించి ఫోన్ పోగొట్టుకున్న సదరు వ్యక్తికి అప్పగించడం జరిగింది. ఇందుకు ఆ వ్యక్తి యాకూబ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యాకూబ్ ను పోలీస్ సిబ్బంది అభినందించారు.

# డివిజన్లలో అభివృద్ధి పనులకై నిధుల కేటాయింపు

## క్రిస్మస్ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

## నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ తో కలిసి సమీక్షించిన మేయర్..

*వరంగల్ క్రైమ్, డిసెంబర్ 17,ప్రభాతవార్త*

బల్దియా పరిధి లోని అన్ని డివిజన్ లలో వివిధ అభివృద్ధి పనుల కోసం నిధుల కేటాయిస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్రిస్మస్ ఏర్పాట్లతో పాటు వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై మేయర్ సమీక్షించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం 66 డివిజన్లకు చెందిన కార్పొరేటర్లకు 30 లక్షల రూపాయల చొప్పు నకేటాయించిన పనులును త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని బల్దియా పరిధి లో గల అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా వివిధ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనుల స్థితి గతులు, వాటి పురోగతిని అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేసేలా ఆదేశించారు క్రిస్మస్ పండగ సందర్భం గా నగర వ్యాప్తంగా 66 డివిజన్ లలో బల్దియా తరఫున విస్తృతం గా ఏర్పాట్లు చేయాలని నగర వ్యాప్తం గా ఉన్న 105 చర్చ్ లను విద్యుదీకరించడం తో పాటు చర్చ్ ఆవరణ లో శానిటేషన్ నిర్వహణ పక్కాగా జరిగేలా వివిధ విభాగాలు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, బయాలజిస్ట్ మాధవరెడ్డి హార్టికల్చర్ అధికారి రమేష్ ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఈ ఈ లు మహేందర్, సంతోష్ బాబు, శ్రీనివాస్, డి ఈ లు, జే ఏ ఓ సరిత తదితరులు పాల్గొన్నారు



## వ్యవసాయ అధికారుల క్షేత్ర సందర్శన

*నడికూడ,డిసెంబర్ 17,ప్రభాతవార్త :*

నడికూడా మండల కేంద్రంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి జైసింగ్, ఉద్యానవనశాఖ అధికారి మధులిక మిరప, మొక్క జొన్న ఆయిల్ ఫామ్ పంటలను, నర్సరీలను క్షేత్రసందర్శన చేయడం జరిగింది. ఇందులో భాగంగా వరి మిరప, మొక్కజొన్న పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ప్రధానంగా మిరపలో ఎర్రనల్లి, నల్లతామర పురుగుల నివారణకు థయోమిథాక్సామ్ 250 మీ.లీ ఎకరానికి లేదా టోల్ఫెన్పైరిడ్ 400 మి.లీ ఎకరానికి లేదా ఫూక్సామెటా మైడ్ 160 మి.లీ ఎకరానికి లేదా ప్రోపృట్ 250మితో ఎకరానికి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే మొక్కజొన్నలో కత్తెరపురుగు ఉధృతి నివారణకు కొరాజన్ 60 మి.లీ ఎకరానికి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే ఆయిల్ ఫాం పంటలో అదిక దిగుబడులు సాధించడానికి మొదటి మూడు సంవత్సరాలలో వచ్చే ఆడ మరియు మగ పూల గుత్తులను క్రమం తప్పకుండా తీసివేయాలి. అలాగే సూక్ష్మదాతుల లోప నివారణకు బోరాన్ మరియ మెగ్నిషియం పిచికారి చేయాలి. అలాగే వరి నారు మళ్ళలో జింక లోప నివారణకు 2 గ్రాముల జింక్ సల్ఫేట్ అర లిటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. ఒక ఎకరానికి సరిపడే నారుమడికి 1 kg నత్రజని, 1 kg బాస్వరం,0.5 ణ పొటాష్ లను వేసుకోవాలి. వరి నాటు వేసే వారంరోజుల ముందు 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలను వరి నారుమడిలో చల్లుకున్నట్లయితే కాండం తోలుచు పురుగు, ఉల్లికాడులను నివారించవచ్చుని తెలిపారు . ఈ క్షేత్ర సందర్శనలో వ్యవసాయ విస్తరణ అధికారి రి. ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా 19 వ తేదీనా నడికూడా రైతువేదిక యందు మిర్చి రైతులకు శాస్త్రవేత్తలచే వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది కాబట్టి పాల్గొనాలని తెలిపారు.



## సహారా బాధితులు ఆందోళన వద్దు: సిఆర్సి పోర్టల్ ద్వారా చెల్లింపులు: ఆర్ఎం హరిప్రసాద్

*భీమదేవరపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త:*

సహారా డిపాజిట్ బాధితులు ఆందోళన వద్దని హనుమకొండ సహారా ఆర్ఎం హరిప్రసాద్ తెలిపారు. మంగళవారం రోజున ముల్కనూర్ సహారా మేనేజర్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో ఆర్ఎం హరిప్రసాద్ మాట్లాడుతూ ఆల్ ఇండియా జనాందోలం సంఘర్షణ అధ్యక్షురాలు పూజిత మిశ్రా ఇటీవల పాదయాత్ర చేపట్టి బాధితులను ఏజెంట్లను భయాందోళన గురిచేయడం సమంజసం కాదని అన్నారు. సుప్రీం కోర్టులో సహారా సేవింగ్ కేసు పూర్తి అయిందని 24 వేల 29 కోట్లు కేంద్ర ప్రభుత్వంలో ఆధీనంలో సహారా ఆస్తులు ఉన్నాయని 2023 మార్చి 31 రోజు వరకు మెచ్యూరిటీ పూర్తయిన డిపాజిట్లకు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్నసహారాఆస్తుల నుండి 5000 కోట్లు సుప్రీమ్ కోర్టుఆదేశాల మేరకు సిఆర్సి పోర్టు ద్వారా బాధితుల వ్యక్తిగత ఎకౌంట్ ఉంటే చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్ఎం వెంకట్ సహారా ఏజెంట్ బాధితులు సహారా సిబ్బంది పాల్గొన్నారు




## అంబేద్కర్ విగ్రహానికి వినతి

*నడికూడ, డిసెంబర్ 17ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికుడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నడికూడ మండల బీ ఆర్ ఎస్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల పై జరుగుతున్నా అరాచకాలను, అణిచివేతల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుండి లగచర్ల రైతన్నలను కాపాడాలన్నారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నడికుడ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమోళి(చందు) మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిదర్శనం అని...రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఏ ఎన్ ఎం ల ముందస్తు అరెస్టు....

*.ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల పరిధిలోని సహాయ ఏ ఎన్ ఎం లను స్థానిక పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



గత 7 ఎండ్ల న్నుడ్డి ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటూ పర్మినెంట్ చెయ్యకుండ్డా ఈరోజు పరిక్షవిధానన్ని ఏర్పాటు చెయ్యడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు సినియార్టీ ప్రకారం పర్మినెంట్ చెయ్యాలని చెలో హైదరాబాద్ కార్యక్రమానికి వెలుచున్న క్రమములో ముందస్తు అరెస్టు చెచారని అరెస్టు లకు భయపడే ప్రసక్తి లేదని వారు మీడియాకు వివరించారు ఈ కార్యక్రమములో.చిట్యాల.వసంత. మమత పుష్ప సరోజన స్వరూప అరెస్టు చేసిన వారిలో ఉన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

### మండల కన్వీనర్ బొంకూరి రాజు...

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కన్వీనర్ బొంకూరి రాజు మీడియాతో మాట్లాడారు..పేద వర్గాల సామాజిక ఆర్థిక అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్య అంశాలైన నాణ్యమైన ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు ప్రజలకు అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు



కల్పించాలని అన్నారు ప్రజలు నిరంతరం ప్రభుత్వాలపై పోరాటం చేయాల్సి వస్తుంద న్నారు విద్యావ్యవస్థలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనీ అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారనిపాఠశాలలు వసతి గృహాలలో వసతులను పునరుద్ధరించాలనీ విద్యార్థులకు పౌష్టికాహారం లో మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలనీ ప్రతి ఐదు గ్రామాల యూనిట్ గా వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటు చెయ్యాలని ఈ సంధర్భంగా అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లకు కేటాయించిన నిధులు మంజూరు చేసి యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సంధర్భంగా బొంకూరి రాజు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంద రమేష్ తో పాటు వివిధ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోకో లో జిల్లా ఛాంపియన్ భీమదేవరపల్లి

*భీమదేవరపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త:*

హనుమకొండ కోకో లో జిల్లా ఛాంపియన్ గా భీమదేవరపల్లి జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. మంగళవారం రోజున మండల స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన జట్టును హనుమకొండలో జరిగే సీఎం కప్ 24 పోటీలలో కోకోలో జిల్లా ఛాంపియంగా భీమదేవరపల్లి జట్టు గెలుపొందినందుకు ప్రజాప్రతినిధులు మండల అధికారులు జట్టు క్రీడాకారులను జట్టు కోచ్ లో అభినందించారు

# సాయుధపోరాట కొదమసింహం దుర్గ్యానాయక్ మృతి

## - సీపీఐ నాయకుల విప్లవ జోహార్లు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కొదమ సింహం, అమరజీవి నల్ల నరసింహులు దళసభ్యుడు, ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ జాటోతూ దుర్గ్యానాయక్ (107) అనారోగ్యంతో మృతి చెందడం పట్ల సిపిఐ పార్టీని దిగ్భ్రాంతికి గురిచేసింది. దేవరుప్పుల మండలం ధర్మాపురంకు చెందిన దుర్గ్యానాయక్ మృతిపట్ల విప్లవ జోహార్లు అర్పిస్తుందని సిపిఐ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ సిహెచ్.రాజారెడ్డి ఆయన మృతదేహంపై పూలమాల శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేశారు. దుర్గ్యానాయక్‌కు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. 107సంవత్సరాల వయసు ఉన్నవారిని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 14వ తేదీన వారిని కలిసి వారితో మాట్లాడినప్పుడు ఎర్రజెండా పట్ల వారికున్న పోరాటపటిమ వివరించడం ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చింది. వారి దగ్గరికి వెళ్లే ప్రతి వారిని పిడికిలి బిగించి రెడ్ సెల్యూట్ చెప్పడంతోనే వారు ఎంత విప్లవ దీక్షకు అంకితమైనారో కనబడుతుంది. కామ్రేడ్ జాటోత్ దుర్గ్య నాయక్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పీడిత ప్రజలపక్షాన



నిలబడి, వారికిఅండగా జాటోతు వంశం మొత్తం ఎన్నోత్యాగాలు చేసిందని, కామ్రేడ్ దుర్గ్యానాయక్ తెలంగాణ టైగర్ కంటెంట్ నల్ల నరసింహులు కుడి భుజముగా, దళములో సభ్యుడుగాఉంటూ, తన చిన్నతనం నుండే ఎర్రజెండా చేతబట్టి నైజాం రజాకార దోపిడిమూకలను ఎదిరించి ప్రజల ధన,మాన ప్రాణాలకు రక్షణగా నిలబడి భూస్వాముల రజాకార్ల గుండెల్లో కొదమసింహమై నిలిచాడని తెలిపారు. నైజాం రాజాకారు గుండాలకు నాయకత్వం వహిస్తున్న విస్నూరు రామచంద్రారెడ్డి కుమారుడు, పరమ రాక్షసుడైన ప్రజల మానప్రాణాలను దోచి పరమ కిరాతకుడైన బాబుదొరను జనగామ రైల్వేస్టేషన్‌లో దొరకబట్టి, చంపి కసి తీర్చుకున్న విప్లవకరుడు కామ్రేడ్ జాటోత్ దుర్గ్య నాయక్



అన్నారు. ఆవిధంగా ప్రజలకు రక్షణగా, గుండాలకు సింహ స్వప్నమై నిలిచాడని తెలిపారు. అలాంటి వీరుడు మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటుగా భావిస్తున్నామని రాజారెడ్డి తెలిపారు. వారి ఆశయ సాధనకోసం నేటి యువతరం ఆయన బాటలో పయనించి ఎర్రజెండా చేతబట్టి ప్రజలకు అండగా నిలవడం ద్వారానే వారి వారసత్వానికి నిజమైన నివాళులర్పించిన వాళ్ళం అవుతామని రాజారెడ్డి తెలిపారు. శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఆదిసాయన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చప్పరి సోమన్న, జనగామ జిల్లా మహిళాసంఘం నాయకురాలు, కామ్రేడ్ నల్లనర్సింలు కుమార్తె, చింతగింజ అరుణ, దేవరుప్పుల మండల సిపిఐ కార్యదర్శి జీడి ఎల్లయ్య, జిల్లా రైతుసంఘం నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి, సిపిఐ కడవెండి గ్రామ నాయకులు బెజగం ఎల్లయ్య, సీతారాంపురం గ్రామ కార్యదర్శి భాషపాక సోమయ్య తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం



## ఇండ్ల సర్వేలో వేగం పెంచాలి

### - అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

**బచ్చన్నపేట, డిసెంబరు17 (ప్రభాతవార్త) :**



ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియలో వేగంపెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బచ్చన్నపేట మండలంలోని బచ్చన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్వేయర్‌లు చేసే ఆన్‌లైన్ నమోదును క్షుణ్ణంగా పరిశీలించి, దరఖాస్తుదారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. గతంలో ఏదైనా గృహపథకంలో లబ్ది పొందారా? ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్వరూపం ఎలాఉంది? ఇల్లు నిర్మించుకోడానికి భూమి అందుబాటులో ఉందా..? స్థలం లబ్ధిదారుడి పేరు మీద ఉందా..? కుటుంబ సభ్యులపేరు మీద ఉందా? వంటి వివరాలపై ఆరాతీశారు. ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా సంబంధిత అన్ని ధ్రువపత్రాలను తనిఖీ చేసి, ఇంటిస్థలం, ప్రస్తుత ఇంటి చిత్రాలను సక్రమంగా యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం అదే మండలంలోని అంగన్వాడీకేంద్రాన్ని సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా వంట సరుకులు, గుడ్లనాణ్యతను పర్యవేక్షించి, సంబంధిత రిజిస్టర్‌లను తనిఖీ చేసి, సిబ్బందికి సూచనలు చేశారు. కేంద్రంలో జరుగుతున్న మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల్లో పురోగతి సాధించాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట డీఎల్‌పీఓ వెంకటరెడ్డి, ఎంపిడిఓ శ్రీనాథ్‌రెడ్డి, పీఆర్ ఏఈ రంజిత్ కుమార్, ఏపీవో కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నరసింహాచారి, అంగన్వాడి టీచర్లు కవిత, వనజ, బాలమణి, సర్వే సంబంధిత అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌జైలులో మెడికల్ క్యాంప్

**జనగామ టౌన్, డిసెంబరు17 (ప్రభాతవార్త) :**



జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ ఆధ్వర్యంలో జనగామ సబ్‌జైల్‌లో మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా జైల్లో ఉన్న ఖైదీలకు టెర్మినల్లి ఇల్ పర్సన్స్ ఎవరైనా ఉన్నారా అని తెలుసుకొని అక్కడ ఉన్న ఖైదీలు అందరికీ రక్త పరీక్షలు నిర్వహించారు. దాంతోపాటు బీపీ, షుగర్ ఇతర టెస్టులను నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో సిబ్బంది టెస్టులను నిర్వహించారు, అనంతరం జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ ఖైదీలనుద్దేశించి మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. అలాగే ఖైదీలకు పెట్టెభోజనం ఎలాఉంది అని చూసి పలు సూచనలను ఇచ్చారు.ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్‌తో పాటు డాక్టర్ ప్రవీణ్, చీఫ్ లీగలైడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.రవీంద్ర, అసిస్టెంట్ లీగలై డిఫెన్స్ కౌన్సిల్ ఆర్ శ్రీహరి, అసిస్టెంట్ జోష్న, జైల్ సూపరింటెండెంట్ కృష్ణ కాంత్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుల వినతి

**బచ్చన్నపేట, డిసెంబరు17 (ప్రభాతవార్త) :**



కొడంగల్ నియోజకవర్గములోని లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలను నిరసిస్తు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఈ సందర్భంగా జిల్లా మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు ఇర్రిరమణా రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్‌లు మాట్లాడుతూ లగచర్లలో రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పల్లా ఆదేశానుసారం అంబేద్కర్‌కు వినతిపత్రంను అందజేశామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, అనిల్‌రెడ్డి, అజీమ్, సిద్దిరాంరెడ్డి, శివకుమార్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మధు, నరేందర్, ఉపేందర్ రెడ్డి, కైసర్ పలువురు పాల్గొన్నారు.

## రైతులపై కాంగ్రెస్ నిరంకుశంపట్ల బీఆర్ఎస్ నాయకుల నిరసన

**జనగామ టౌన్, డిసెంబరు17 (ప్రభాతవార్త) :**



రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పల్లా ఆదేశానుసారం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులపట్ల బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, మాజీ మార్కెట్‌చైర్మన్ బాల్దె సిద్దిలింగం ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, జనగామ పట్టణ అధ్యక్షులు తాళ్లసురేష్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గములోని లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలను నిరసిస్తు వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జనగామ నియోజకవర్గంలోని మండలాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌కు వినతిపత్రంను అందజేశామన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

### - రూ.20వేల నగదు..కారు స్వాధీనం

**రఘునాథపల్లి, డిసెంబరు17 (ప్రభాతవార్త) :**



మండలంలోని ఫతేషాపురం గ్రామ శివారులో చౌడారం వెళ్లే రోడ్డు పక్కన ఉన్న తోకల వెంకటరెడ్డి కోళ్ల ఫారం పక్కన పేకాట ఆడుతున్న ఇద్దరిని సోమవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ డి.నరేష్ కథనం ప్రకారం పతేషాపురం శివారులో ఆరుగురు పేకాట ఆడుతుండగా పోలీసులు దాడి చేయగా నలుగురు పరారయ్యారు. ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని వారి నుండి ఎర్టిగా కారు, రూ. 20వేల నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేమిడి సుధాకర్, కత్తెరశాల దయాకర్, నోముల నర్సింహులు, నీల శ్రీనివాస్, బల్విందర్ సింగ్. మహిపాల్ అనే ఆరుగురు పేకాట ఆడుతుండగా పోలీసులు దాడి చేయడంతో నలుగురు పరారయ్యారు. కేమిడి సుధాకర్‌తో పాటు కత్తెరశాల దయాకర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పేకాటఆడుతున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు వెనక్కి తీసుకోవాలి

**తరిగొప్పుల, డిసెంబరు17 (ప్రభాతవార్త) :** లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేసినందుకుగాను మండలకేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మండల అధికార ప్రతినిధి చిలువేరు లింగం మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు వెనక్కి తీసుకొని వెంటనే వారిని విడుదల చేయాలని, లేనిచో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పల్లా ఆదేశాల మేరకు పెద్దఎత్తున నిరసనలు తెలుపుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాస్, చెన్నూరి సంజీవులు, తాళ్లపల్లి పోచయ్య, వంగ రామరాజు, పాండ్యాలరాజు, తాళ్లపెల్లి రాజేశ్వర్ గౌడ్, భూసయాదగిరి, సారయ్య, యాటెల్లి ఉప్పలయ్య, ఎదునూరి నరసింహులు, అంకం శ్రీను, మాటూరి రమేష్, చింతల జైపాల్, సుంకరి సారయ్య, రాజయ్య, కాత కిరణ్, జాగీర్ వెంకటేశ్వర్లు, లకవాత్ చందులాల్, కొండకుమార్ పాల్గొన్నారు.



# ముత్తోజిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

*నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

పట్టణంలోని ముత్తోజిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కోసం కమిటీ సభ్యులు సర్వే నిర్వహించారు. 2023 సంవత్సరంలో ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ ప్రజా క్షేమం ద్యేయంగా ప్రజాపాలన అందిస్తున్నా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అమలుపరుస్తున్న పథకాలు అన్ని వినియోగించుకోవాలని నర్సంపేట శాసన సభ్యులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులకు ఆదేశాలను ఇచ్చారు. లబ్దిదారుల ఎంపిక పక్షపాతం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల కోసం ఆన్లైన్ సర్వే నిర్వహిస్తున్న అధికారికి గ్రామ ప్రజలందరు సహకరిస్తూ గ్రామ అభివృద్ధికి అందరూ తోడ్పడాలని, మన గ్రామానికి వచ్చిన అధికారికి సర్వే నిర్వహిస్తున్నప్పుడు వారు అడిగే ఆధార్ కార్డు, రేషన్ కార్డు ప్రజలందరు గమనించి వారికి చూపించాలని, ఆన్లైన్ సర్వే నిర్వహిస్తున్నప్పుడు వచ్చిన అధికారికి ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సర్వేలో కాంపెల్లి వీణ, దూపాటి దీప్తి, వేముల నవీన్, చీదురాల రాంరెడ్డి, కేశపాక సాంబయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



**నల్లబెల్లిలో.....:**మండలంలోని నారక్కపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఇంటింటి సర్వేను కమిటి సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సర్వేకు సహకరించాలని, సరైన సమాచారం మేరకు రికార్డు చేయించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, సర్వే అధికారి అజ్మీర బాలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్‌గౌడ్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్, కేత రాజేందర్, మాజీ ఎంపిటిసి గుండాల రాజకొమురయ్య, మాజీ వార్డు సభ్యులు సిద్ద స్వామి, నాయకులు దండెం రవి, ఎండి. హుస్సేన్, ఇట్టబోయిన కోటి ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాల సర్వేను వేగవంతం చేయాలని ఎంపిడివో డా.అరుందతి అన్నారు. మండలంలోని నాచినపల్లి, తిమ్మంపేట గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ గృహాల సర్వేను, ఉపాధిహామి పథకం, వన నర్సరీ బ్యాగులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం వన నర్సరీ బ్యాగులను పూర్తి స్థాయిలో నింపాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీ ఉపాధిహామి పథకంలో కూలీలకు పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ మధు, ఫీల్డ్ అసిస్టెంట్ జయ, కారోబర్ అశోక్‌రెడ్డిలు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....:**ఎలాంటి వివక్షత లేకుండా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో మంగళవారం అధికారులు నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల ఆన్లైన్ సర్వే చేపట్టారు. ముఖ్య అతుథులుగా పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల హామీల్లో భాగంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిచేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని, రమేష్, మాజీ ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్, గ్రామ కార్యదర్శి తిప్పని చేరాలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు లావుడ్య వెంకన్న, నాయకులు బొనగాని సారయ్య, బాదావత్ పెద్ద వీరు, భూక్య సురేష్, ముత్యం భద్రయ్య, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఆకుల అశోక్, మాలోతు బీమా, పూల్‌సింగ్, కక్కెర్ల మధు, ఒంటరి బాబు, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కయాజ్, తేదజావత్ శివ, తేజావత్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాకు ఇబ్బంది లేదు అన్నదాతలు అధైర్యపడోద్దు

**-నర్సంపేట వ్యవసాయ సంచాలకులు దామోదర్‌రెడ్డి**

*నల్లబెల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



ఈ మధ్య యూరియా కొరత ఉందని సామాజిక మాద్యమాలలో రావడంతో పాటు పుకార్లు వస్తున్నాయని ఈ విషయంలో అన్నదాతలు ఆందోళన చెందవద్దని యూరియా సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేదని నర్సంపేట సహాయ వ్యవసాయ అధికారి కే.దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఫర్టిలైజర్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపులలోని రికార్డులను తనిఖీ చేయడంతో పాటు స్టాకు రిజిస్టర్ రాసే విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను ఎలాంటి లింకులు లేకుండా షాపు యజమానులు అందించాలని లింకుల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఆ షాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతు కొనుగోలు చేసినా ప్రతి ఎరువుతో పాటు పురుగు మందులకు సంబంధించిన రషీదును తప్పనిసరిగా అందజేయాలని ఆయన షాపు యజమానులను ఆదేశించారు. రైతులు అవసరాన్ని బట్టి ఆయా మోతాదుల్లో పంటలకు అనుగుణంగా యూరియాతో పాటు పురుగుల మందులు వాడాలని ఆయన మండల అన్నదాతలకు సూచించారు. మండలంలోని పంట సాగుకు అనుగుణంగా యూరియా నిల్వాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఏ షాపు యజమాని అయినా యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరళించడంతో పాటు లింకుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు, అన్నదాతలు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. రైతులకు ఇబ్బంది గురి చేసే ఎలాంటి షాపు యజమానిపైన అయినా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మత్తు పదర్థాల పట్ల యువతను మేల్కొలపాలి

*నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

సమజాంలో పెరిగిపోతున్న అవినీతి అక్రమాలతో పాటు మత్తు పదార్థాల పట్ల యువతను మేల్కొలపాలని ఎంసిపిఐయు కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం పట్టణంలో యూత్ సమావేశం బాధ్యులు బండారి మల్లేషం అధ్యక్షతన ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, పాలకులు పెట్టుబడిదారి వర్గాల కనుసన్నల్లో పనిచేస్తూ పాశ్యాత్య సంస్కృతిని పెంపొందిస్తూ విచ్చలవిడిగా మత్తు పానియాలను డ్రక్స్ అశ్లీల చిత్రాలను ప్రోత్సహిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఈ క్రమంలో యువత శక్తి నిర్వీర్యమౌతుందని అన్నారు. మరోపక్క పేద ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ అసైన్డ్ భూములను అంగ అర్ధ బలం ఉన్న వ్యక్తులు ఆక్రమించుకొని యదేచ్ఛగా అమ్మకాలు కొనుగోలు చేపడుతుంటూ ఆపే వారు కరువయ్యారన్నారు. నిలువ నీడలేక ఎంతో మంది పేదలు ఇంటి స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని పేదలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత సన్మార్గంలో నడిచి సమస్యల సాధన కోసం పోరాటాలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఈర్ల రాజు, కసుబాల సతీష్, బెజ్జంకి రాజేష్, గడ్డం పవణ్‌కళ్యాణ్, రతన్‌కుమార్, రాజు, కుక్కల కార్తిక్, యాకయ్య, రాజేష్‌బాబా, అఖిల్‌లు పాల్గొన్నారు.



**నర్సంపేట వార్త**

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఐకేపి అధికారుల తీరును నిరసిస్తూ ప్రజాసంఘాలు నిరసన

*నల్లబెల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



మండల ఐకేపీ అధికారుల తీరును నిరసిస్తూ ప్రజా సంఘాలు, రైతుల ఆధ్వర్యంలో ఐకేపీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం బట్టు సాంబయ్య, బొట్ల నరేష్, పులి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సన్నరకం వడ్లు కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన రైతు కొనుగోలు కేంద్రంలో ఐకేపీ అధికారులు నిర్లక్ష్యంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. నల్లబెల్లి ఐకేపి అధికారులు రైతులకు పంపించేయాల్సిన భారదన్ను దళారులకు అప్పగిస్తున్నారు. తరుగు పేరుతో రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని అన్నారు. ఇట్టి విషయం వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ నల్లబెల్లి మండల పరిధిలో నారక్కపేట కొనుగోలు కేంద్రంని రైతులకు అవసరమైన కేంద్రాలకు పంపిణి చేస్తున్న పర్దాలు మంచినీటి సౌకర్యాలు లేకపోవడంతో ఏపీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ ఆదేశాలు పాటించకుండా వివరించిన తీరుపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వడ్ల కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపూ విచారణ చేపట్టి రైతుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ఐకెపి అధికారి తక్షణమే సస్పెండ్ చేసి రైతులను ఆదుకోవాల్సిందిగా కోరారు. అరుణ్, రాజన్న, మొగిళి, కుమారస్వామి, వెంకన్న, సమ్మయ్య, ప్రసాద్, అన్న రాజన్న పాల్గొన్నారు.

## వైద్య రంగానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత

*చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగానికి తగిన ప్రాధాన్యత ఇస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్స్ వాహనం మంజూరి అయింది. ఈ మేరకు స్థానిక ఆసుపత్రి వద్ద గోపాల్‌నాయక్ అంబులెన్స్‌ను ఆసుపత్రికి అందించి ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేశాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలకు అంబులెన్స్‌లు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రైవేటుకు మాదిరిగా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు ఉన్నందున ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిని డా.సరోజ, సిహెచ్‌వో భద్రయ్య, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, రమేష్‌యాదవ్, సంపత్‌రెడ్డి, బండి హరీష్, తాళ్లపల్లి నర్సయ్యగౌడ్, జోరు వీరయ్య, కందిక ప్రవీణ్‌కుమార్, చెవ్వ వెంకన్న, మెంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మారు పేర్ల సమస్యను త్వరగా పరిష్కరించండి

*కోల్ బెల్ట్, డిసెంబర్ 17, ప్రభాత వార్త*



సింగరేణి కార్మికులకు ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులైన యూనియన్ నాయకులైన మారుతున్న త్వరగా పరిష్కారిస్తామని మభ్యపెడుతూ కార్మికులను మోసం చేస్తున్నారని ఇప్పుడు నడుస్తున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు మారుపేరుల సమస్యపై చర్చించి పరిష్కరించాలని మరియు ఎంతో కాలంగా కార్మికుల చిరకాల కోరిక అయిన సొంతింటి కల లో భాగంగా ఎవరికోటరు వారికే ఇవ్వాలని లేదా మండల 50 గజాల అన్యాక్రాంతమవుతున్న సింగరేణి స్థలాన్ని కేటాయించాలని కోలింధ్యాలు అవుతున్న అలవెన్స్ లపై ఐటి మాఫీ ఒప్పందం అమలు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి గారికి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు కేటీకే 6 గనిలో బ్రాంచ్ కార్యదర్శి కంపెటి.రాజయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికుల సంతకాల సేకరణలో పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షనర్స్ డే

*భూపాలపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్స్ డే నిర్వహించారు . కార్యక్రమంలో భాగంగా డిఎస్ నకారా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కట్టా రామచంద్రమూర్తి మాట్లాడుతూ పెన్షనర్లకు సంబంధించిన అనేక సమస్యలను ప్రస్తావించారు. పెన్షనర్లకు ప్రతినెల 1వ తారీఖున పెన్షన్ అందజేయాలని ఇంటీరియర్ రిలీఫ్ అయిదు శాతం అందజేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని కాంట్రాక్టు పద్ధతులు విధులు నిర్వహిస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పగడాల ఐలయ్య నాయకులు గాదం పోచయ్య, ఆడప రాజయ్య, రాము నాయక్, విక్రం సింగ్ రామారావు ,నారాయణరెడ్డి రవీందర్ రెడ్డి, లక్ష్మణ్ రావు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యవర్గంలో పలువురికి చోటు

*భూపాలపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ అధ్యక్షతన హైదరాబాద్ హరిహర కళాక్షేత్రంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తౌటం ప్రభాకర్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా అడ్డగట్ల శ్రీధర్ ,కార్యవర్గ సభ్యులుగా కొలిపాక ప్రసాద్ లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏలగొండ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు బొద్దుల శంకర్, యువజన విభాగం నాయకులు సంఘం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కలెక్టర్ హామీతో హర్షం వ్యక్తం చేస్తున్న**

**ప్రిన్సిపల్, విద్యార్థినీలు**

*చిట్యాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కళాశాల ఆవరణలో ఉన్న బండలను, పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లా కలెక్టర్ హామీతో ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. విద్యార్థినీలకు అసౌకర్యంగా ఉన్న బండలను, గోతిలో ఉన్న పిచ్చి మొక్కల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి కలెక్టర్ కు ఏ కరవు పెట్టారు. స్పందించిన కలెక్టర్ పిచ్చి మొక్కల స్థలాన్ని పరిశీలించారు. వాటిని అతి తొందరలో తొలగించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. పిచ్చి మొక్కలు తొలగించడం వల్ల విద్యార్థినిలకు పాముల భారీ నుండి విముక్తి కలుగుతుంది. అనంతరం అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ హేమ, ఎంపీడీవో, ఎంపీ ఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఆర్ ఐ రాజు, ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి లు విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## సెకండ్ ఏఎన్ఎంల అరెస్టులు సరికాదు

*ప్రభాతవార్త, రేగొండ :*



సెకండ్ ఏఎన్ఎం ల అక్రమ అరెస్టులు చేయడం సరికాదు అని సెకండ్ ఏఎన్ఎం ల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బొట్ల దీన, కటకం సదాలక్ష్మి లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సెకండ్ ఏఎన్ఎంలును హైదరాబాదులోని వైద్యశాఖ కమిషనరేట్ కు తమ బాధలను విన్నవించుకోవడానికి వెళ్తున్న క్రమంలో స్థానిక పోలీసులు అరెస్టు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర గవర్నమెంటు మమ్మల్ని అరెస్టు చేయడం సరైన విధానం కాదని అన్నారు. ధర్నాలో, రాస్తారోకో చేయడానికి వెళ్లడం లేదని మా సమస్యలను చెప్పుకోవడానికి వెళ్తున్నామని అన్నారు. ఈ అక్రమ అరెస్టులతోని మా ఉద్యమాలు ఆపలేరని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఖండించారు. గత 17 సంవత్సరాలుగా సెకండ్ ఏఎన్ఎం లుగా చాలీచాలని జీతాలతో ప్రతి గ్రామంలో, పట్టణాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాలలో సెకండ్ ఏఎన్ఎం లకు ప్రమేయం లేని విషయాలలో కూడా సేవలను ప్రభుత్వం వినియోగించుకుంటున్నదని అన్నారు. కానీ ప్రభుత్వం సెకండ్ ఏఎన్ఎంల సేవలను గుర్తించి పర్మినెంట్ చేయవలసి ఉండగా నిమ్మకు నీరు ఎత్తడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 17 సంవత్సరముల క్రితం నుండి పని చేస్తున్న మాకు ఈనెల 28న జరిగే పరీక్షల ద్వారా పాస్ అయితేనే పర్మినెంట్ చేస్తామని అనడం ప్రభుత్వ అవివేకానికి నిదర్శమని అన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి పరీక్షలు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 6500 మంది సెకండ్ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయాలని, గ్రాస్ శాలరీ అయిన వచ్చేటట్లు చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు బి కళావతి, కే మంజుల, ఎన్ రాధిక, వై జ్యోత్స్నా దేవి, కే భాగ్య , ఎన్ యాదలక్ష్మి, బి అనసూర్య పాల్గొన్నారు.

## కేటీకే ఐదవ గనిలో చేరిన ట్రైని ఉద్యోగులు

*కోల్ బెల్ట్, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

కేటీకే ఫైవ్ ఇంక్లైన్ ఎస్, ఓ , ఎం, ఎండి జాకీర్ హుస్సేన్ జాయినింగ్ రిపోర్ట్ ,ట్రైనీ, ఎలక్ట్రిషన్ ట్రైని, ఫోర్ మెన్ ట్రైని జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వెల్ఫేర్ ఆఫీసర్ ఈ సందీప్ కుమార్ , అండర్ మేనేజర్ ,పి దేవేందర్ ,గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా, ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, భోగ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జయశంకర్ వార్త

## వ్యవసాయంలో నష్టం

**మహిళ ఆత్మహత్య ప్రయత్నం**

**చికిత్స పొందుతున్న మహిళకు**

**అండగా నిలిచిన జయశంకర్ ఫౌండేషన్**

**ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్ మారుతి**

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 17 ,ప్రభాతవార్త:*



వ్యవసాయంలో నష్టం రావడంతో అప్పులు ఇచ్చిన వారి ఇబ్బంది పెట్టడంతో సమస్య భరించలేక భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ మంజు నాయక్ తండకు చెందిన బానోతు చందన అనే నిరుపేద మహిళ గడ్డి మందు సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు హాస్పిటల్ కి తరలించారు. అమ్మ వైద్యానికి డబ్బులు లేని పరిస్థితి రావడంతో వారి కుటుంబ దాతల సహకారం కొరగా విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి.మారుతి వారి ఇంటికి వెళ్లి అ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాంబరాతి పోషన్న, మరియు ఫౌండేషన్ యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, జిల్లా కన్వీనర్ బోనాల మధు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గండ్ర సత్యనారాయణ రావు

**జిల్లాలో కాలేశ్వరం ప్రాజెక్టు ఉన్న**

**ఒక చుక్క కూడా నీరు అందియ్యలే**

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



శాసనసభ సమావేశాల సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ సమస్యలపై మంగళవారం శాసనసభలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లాలో మా నియోజకవర్గానికి తలాపున కాలేశ్వరం ప్రాజెక్టు ఉన్న అక్కడి నుండి మా నియోజకవర్గానికి ఒక చుక్క కూడా నీరు రాలేదని , గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టు కట్టిన అది కూడా మూడు పిల్లర్లు కుంగిపోయిందని , నియోజకవర్గానికి దేవాదుల కెనాల్ ప్రాజెక్టు 1989లో ప్రారంభించిన ఆ ప్రాజెక్టు నిరుపయోగంగా ఉందని ఆ కెనాల్ ద్వారా గోరుకొత్తపల్లి రేగొండ టేకుమట్ల చిట్యాల నాలుగు మండలాలకు డిపిఎం 38 దేవాదుల ద్వారా గణపురం రిజర్వాయర్కు మూడు టీఎంసీల నీరు ఇస్తున్నారని దాని ద్వారా రామప్ప లైన్ కలిపితే 44,700 ఎకరాలకు పంటలు పండే అవకాశం ఉందని ఆ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని శాసనసభలో మంత్రి గారికి విజ్ఞప్తి చేశారు.. గత ప్రభుత్వంలో 63 సెంటీమీటర్ల వర్షపాతం కారణంగా గోర్లవేడు ఇందిరా సాగర్ ప్రాజెక్టు నాలుగు దిక్కుల కొట్టుకపోయి ప్రాజెక్టు లిఫ్టులు కూడా కొట్టుకపోయినాయని అవి మంజూరు చేయాలని అదేవిధంగా పంచాయతీరాజ్ రోడ్లు కూడా కొట్టుకుపోయాయని, మొరంచ పల్లె వరదలకు కొట్టుక పోయి చనిపోయిన వారికి ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదని వారి కుటుంబాలకు నష్టపరిహారం అందియాలని శాసనసభలో మంత్రులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు విజ్ఞప్తి చేశారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

# వరి మినికిట్స్ విత్తనాల పంపిణీ

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్17,ప్రభాతవార్త: మహబూబాబాద్ పట్టణంలోని రైతువేధిలో మంగళవారం మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎడిఏ అజ్మీర శ్రీనివాస్‌రావు రైతులకు వరి మినికిట్స్ విత్తనాలను పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయం నుండి విడుదలైన చీడపీడల నుండి తట్టుకునే రకాల ఆర్ఎన్ఆర్ 31479, ఆర్ఎన్ఆర్ 35008 అధిక



దిగుబడినిచ్చే సన్నరకం ధాన్యం విత్తనాలను రైతులకు అందజేశారు. 4కేజిల బస్తాలు ఒక్కొక్కటిని రైతులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ వరి వంగడాల దిగుబడులను వ్యవసాయ అధికారులు పరిశీలించనున్నట్లు తెలిపారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, ఎఈవో సాయిప్రకాష్‌లు ఉన్నారు.

## రైతు దీక్షకు సిపిఐ సంఘీభావం

కురవి,డిసెంబర్17,ప్రభాతవార్త:



మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన రైతు బేతమల్ల సహదేవ్ తాను తీసుకున్న బ్యాంకు రుణం రూ.80వేలు మాఫీ కాకపోవడంతో నిరసనగా దీక్ష చేపట్టాడు. మంగళవారం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి దీక్షా శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతుల యొక్క సాంకేతిక సమస్యలు పరిష్కరించడానికి ఏ కారణం చేత రుణమాఫీ కాలేదో స్పష్టంగా తెలియజేప్పే యంత్రాంగం లేకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారన్నారు. గత ప్రభుత్వం లాగానే కొంతమంది రైతులకు రుణమాఫీ చేయకుండా ఎగనామం పెట్టాలనే దురుద్ధేశం స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామిమేరకు వెంటనే 2లక్షల లోపు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీ కదనభేరి గోడపత్రిక ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్17,ప్రభాతవార్త:



సంఘాలకు అతీతంగా కాకతీ కదనభేరి పేరుతో వరంగల్‌లో జరిగే సభకు ఆయా సంఘాల బాధ్యులు మద్దతు ఇవ్వాలని టిఎస్‌సిపిఎస్‌యు మండల అధ్యక్షుడు వీరన్న కోరారు. మంగళవారం మండలంలోని మాధవపురం పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాద్యాయులతో కలసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమలు చేయబోతున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని, సిపిఎస్‌ను వ్యతిరేకిస్తూ ఈ నెల 22న వరంగల్‌లోని ఇస్లామియా గ్రౌండ్‌లో కాకతీ కదనభేరి నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాద్యాయుడు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ ఏకీకృత పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. సిపిఎస్ విధానం అనేది ఆసరా పెన్షన్ కంటే హీనంగా రావడం చాలా దురదృష్టకరమని అందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాద్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు వెంకన్న, ఉపాద్యాయ బృందం స్నేహలత, సౌభాగ్య, నాగయ్య, రమాదేవి, బాబిరెడ్డి, చారి, చంద్రశేఖర్, హైమావతి, మమత తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల గిరిజన రైతులను వెంటనే విడుదల చేయాలి

కురవి,డిసెంబర్17,ప్రభాతవార్త: లగచర్ల ఘటనలో అరెస్ట్ చేసిన గిరిజన రైతులను వెంటనే విడుదల చేయాలని డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం కురవి మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మానుకోట విద్యార్థుల ప్రభంజనం

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్17,ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మహబూబాబాద్ జిల్లా విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ నెల 14,15,16లో ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాలోని పెద్దవంగర మండలం జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలకు చెందిన చిట్యాల విద్యార్థి బృందం ప్రధమస్థానంలో నిలిచారు. రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో యంజెపిటి బిసిడబ్ల్యూఆర్ఎస్ బాలుర విద్యార్థుల బృందం దంతాలపల్లి 5వ స్థానంలో నిలిచారు. ఈ పోటీల్లో 33జిల్లాలు పాల్గొనగా మహబూబాబాద్ జిల్లా విద్యార్థులు విజయం సాదించడం పట్ల జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ నెహ్రురాథోడ్, డాక్టర్ అనిల్‌గుప్తా, డాక్టర్ కాలేరు సత్యనారాయణ, సీనియర్ నాయకులు మంగపతిరావు, మైస నాగయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాహితి శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, చెకుముకి కన్వీనర్ ఆగుర్తి సురేష్, రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్, రాష్ట్ర కమిటీ సభ్యులు తడకమల్ల బ్రహ్మం, ఎర్రంరెడ్డి ఉమాదేవి, జిల్లా, మండల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మెకు ఆటో యూనియన్ మద్ధతు

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్17,ప్రభాతవార్త:



సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెకు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు నలమాస సాయి మంగళవారం మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సమగ్ర కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. వారు భోదించే కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాలలో మా పిల్లలు కూడా చదువుతున్నారని ఉపాద్యాయులు సమ్మెలో ఉండడం వలన మా పిల్లల భవిష్యత్తు అందకారంలో పడే అవకాశం ఉందన్నారు. ఉపాద్యాయుల సమ్మెతో మాకు వచ్చే కిరాయిలు కూడా లేకుండా పోయాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. ఆయన వెంట ఆటో యూనియన్ నాయకులు ఉన్నారు.

## ప్రభుత్వం హామిలను అమలు చేయాలి

కురవి,డిసెంబర్17,ప్రభాతవార్త: గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సిపిఐ మండల కమిటీ నాయకులు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. రైతు సర్వేలో భాగంగా మంగళవారం మండలంలోని కందికొండ గ్రామంలో రైతుల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాల్లో ఇండ్లు, సీసీరోడ్డు పనులు లేక అధ్వాన్న స్థితిలో ఉన్నాయన్నారు. రేషన్‌కార్డులు, పెన్షన్‌లు లేక ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఆర్ అండ్ బి రోడ్డు నుండి నాగుల కుంట పోయే రోడ్డులో రాళ్లు కొట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.రాములు, కె.ఉప్పలయ్య, ఎల్లయ్య, ఒంగూరు వీరయ్య, సుశీల, స్వామినాయక్, గోప్పయ్య, అబ్బయ్య, యాదగిరి, గోపయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రీసైక్లింగ్‌పై అవగాహన

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్17,ప్రభాతవార్త:




ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రియేటివిటి క్లబ్‌లో భాగంగా మంగళవారం మండలంలోని పర్వతగిరి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్లాస్టిక్ రీసైక్లింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారు ఉన్నత శిఖరాలకు చేరే విధంగా సంస్థ ఆధ్వర్యంలో కృషిచేయడం జరుగుతుందన్నారు. వివిధ రకాల సైన్స్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు మందుల శ్రీరాములు స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తాటి మల్లయ్య, ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

## దర్గ్యనాయక్ మరణం బాధాకరం

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్17,ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రజలను ఏకంచేసి పోరాడిన దర్గ్యనాయక్(107) జనగామ జిల్లాలోని ధర్మపురం తండాలో తుదిశ్వాస విడిచారని వారి మరణం బాధాకరమని గిరిజన చైతన్యవేధిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. మంగళవారం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బానోత్ వెంకన్న, భూక్య హరినాయక్‌లతో కలసి స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్నేవాడికి భూమి కావాలని, నైజాం రజాకారుల ఆగడాలని అరికట్టాలని దోపిడికి వ్యతిరేకంగా బందుకు చేతపట్టిన వీరుడు దర్గ్యానాయక్ అని కొనియాడారు. పేదల పక్షాన అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. తన తుదిశ్వాస వరకు ఎర్రజెండాను విడువకుండా ప్రజల కోసం నిలిచిన నాయకుడు దర్గ్యానాయక్ అన్నారు. వారి ఆశయాలను నెరవేర్చాలని ఆయన పిలుపు నిచ్చారు. వారి పోరాటాన్ని స్మరించుకునే విధంగా స్థూపాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, ఉపేందర్, రమేష్, నిరోషా తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే నేషనల్ అవార్డు అందుకున్న రాజేందర్‌గౌడ్

మహబూబాబాద్,డిసెంబర్17,ప్రభాతవార్త:



మహాత్మ జ్యోతిబాపూలే నేషనల్ అవార్డు-2024ను బిసి రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్ న్యూఢిల్లీలో బహుజన సాహిత్య అకాడమి చైర్మన్ నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్నందున జాతీయ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా ఢిల్లీ క్యాబినెట్ మినిస్టర్ ముకేశ్ కుమార్ ఆహ్లావత్, ఎమ్మెల్యే విశేష్ రవి, కాన్షిరాం ఫౌండేషన్ చైర్‌పర్సన్ బిబి స్వర్ణకౌర్‌లు పాల్గొన్నారు.

# మేచరాజుపల్లిని,నెల్లికుదురులోనే కొనసాగించాలని వినతి

నెల్లికుదురు,డిసెంబర్ 17, ప్రభాతవార్త

మేచరాజుపల్లి గ్రామాన్ని నెల్లికుదురు మండలంలోనే కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌ను కలిసి మంగళ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందచేసినట్లు మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు తెలిపారు.వినతిపత్రం అందచేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ....ఇటీవల ప్రభుత్వ నిర్వహించిన కులగణన సర్వేలో మేచరాజుపల్లి గ్రామం నెల్లికుదురు మండలంలో కాకుండా ఇనుగుర్తి మండలంలోని చూపిస్తున్నందున నెల్లికుదురు మండలంలోనే మేచరాజుపల్లి గ్రామం చూపించాలనే విషయంను జిల్లా కలెక్టర్‌కు క్షుణంగా వివరించామన్నారు.గతంలో ఇలాగే జూలై 25 2022న కొత్తగా ఇనుగుర్తి మండలం ఏర్పాటైయ్యేటప్పుడు మేచరాజుపల్లి లేకుండానే



మండల నోటిఫికేషన్ ఇచ్చారని,కానీ మరల సెప్టెంబర్ 26,2022న మాత్రం జిఓ నెం 101ద్వార మేచరాజుపల్లి గ్రామాన్ని మండలంలో కలిపి ఏర్పాటు చేశారని ఇచ్చిన క్రమంలో గ్రామప్రజల తీర్మాణం లేకుండా హైకోర్టును ఆశ్రయించగా 23 మార్చి,2023న హైకోర్టు ఇనుగుర్తి మండలంలో కలిపిన మేచరాజుపల్లిని రద్దుచేసి,నెల్లికుదురు మండలంలోనే కొనసాగించాలని తీర్పు ఇచ్చిందనే విషయాలను కలెక్టర్‌కు వివరించడంతోపాటు సంబందిత అర్డర్ పత్రాలను చూపించామన్నారు .మేము తెలిపిన వివరాలకు కలెక్టర్ స్పందిస్తూ హైకోర్టు ఉత్తర్వాల ప్రకారం సర్వేలో ఇనుగుర్తిలో చూపించినంత మాత్రాన ఇబ్బంది ఏమి లేదని, మేచరాజుపల్లి నెల్లికుదురు మండలంలోనే కొనసాగుతుందని కలెక్టర్ తెలిపినట్లు వారు తెలిపారు. ఎం వీరయ్య,కోటగిరి రమేష్, ముంజంపల్లి వీరన్న,కె విజయ్ కుమార్,డి కుమార్,డి వెంకన్న,ఎండి జిలానీపాష, వంశీ, యాకయ్య,వై వెంకన్న, ఎం దేవేందర్,బి వెంకన్న,పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల అన్‌లైన్‌సర్వే

నెల్లికుదురు,డిసెంబర్ 17, ప్రభాతవార్త



కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేయడానికి సిద్దమైన క్రమంలో మండలంలోని రత్తిరాంతండాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కోసం మంగళవారం అన్‌లైన్ సర్వేను నిర్వహించినట్లు డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....ఏలాంటి పక్షపాతం లేకుండా, పార్టీలకతీతంగా గ్రామాలు,తండాల్లో ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు అధికారులు చేపడుతున్న అన్‌లైన్ సర్వేకు గ్రామ ప్రజలు సహకరించాలని,అధికారులు అడిగే రేషన్‌కార్డు,అదార్‌కార్డులను విధిగా చూపించి అన్‌లైన్ సర్వేలో ఉత్సహాంగా పాల్గొనాలని సూచించారు. గ్రామపార్టీ అద్యక్షులు సురేష్‌నాయక్, వెంకన్న, మోహాన్ నాయక్,హనుమ,లక్ష్మలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## జిపి కార్మీకుల సమస్యలు పరిష్కరించాలిః సిపిఎం

నెల్లికుదురు,డిసెంబర్ 17, ప్రభాతవార్త



జిపి కార్మీకులు సమ్మెతో విధులు బహిష్కరించి ఛలో హైద్రాబాద్‌కు పోవడం వలన గ్రామంలో అపరిశుభ్రత పేరుకపోయిందని,దీనితో మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో దుర్వాసన వస్తుండటంతో వ్యాదులు వచ్చేప్రమాధం పొంచి ఉన్నందున,ప్రభుత్వం జిపి కార్మీకుల సమస్యలను పరిష్కరించి విధులు నిర్వర్తించేలా కృషిచేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకన్న,శ్రీను,వెంకటయ్య,బయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మీకులను అణచివేతతో అపలేరు

నర్సింహులపేట,డిసెంబర్ 17, ప్రభాతవార్త



జిపి కార్మీకుల ఉద్యమాన్ని అణచివేతతో ఆఫలేరని జిపి కార్మీకుల మండల అద్యక్షులు బేతుమల్ల రమేష్ అన్నారు.మంగళవారం జిఓ 51 రద్దుతోపాటు ఉద్యోగ భద్రత,వేతనాల పెంపుకై హైద్రాబాద్‌లో నిర్వహించే శాంతియుత ధర్నాకు వెల్తుండగా పోలీసులు అక్రమ అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించారని,ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యశులు మహామ్మద్ షఫీ,కోశాధికారి కృష్ణ,దేవేందర్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆరెస్టు చేయడం సరికాదు

నర్సింహులపేట,డిసెంబర్ 17, ప్రభాతవార్త



లఘుచర్ల గిరిజన రైతులను అక్రమంగా అరెస్టును నిరసిస్తూ మంగళవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,విగ్రహానికి వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా పార్టీ యూత్ మండల అద్యక్షులు బండి రమేష్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలను అణచివేతలపై శాషన సభలో గళం వినిపించిన ఎమ్మెల్యేల నినాదాన్ని చేస్తూ శాసనసభను వాయిదా వేయడానికి నిరసిస్తూ లఘుచర్ల బాదితులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం,వెంకన్న,బిక్షునాయక్,సీతరాం నాయక్,లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులను విడుదల చేయాలి

ఇనుగుర్తి,డిసెంబర్ 17, ప్రభాతవార్త



వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామ రైతులపై కాంగ్రేస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టిజైల్లో నిర్భందించిన రైతులను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షులు బేతుమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేసి,నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మండల వర్కింగ్ అధ్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి,దార్ల రాంమ్మూర్తి, పింగిలి శ్రీనివాస్,గండు నాగయ్య,దేవేందర్,మంగ్యనాయక్,లింగాల శ్రీను,రజినికాంత్‌మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాకతీ కదనభేరి పోస్టర్ ఆవిష్కరణ

ఇనుగుర్తి,డిసెంబర్ 17, ప్రభాతవార్త



పాతపెన్షన్ సాదనకై సిపిఎస్ వద్దు ఏపిఎస్ ముద్దు అనే నినాదంతో టిఎస్ సిసిఎస్‌ఈయు ఈ నెల 22న చలో హాన్మకొండ కాకతీ కదనబేరి పోస్టర్‌ను జడ్పిఎచ్ఎస్,టిజిడబ్లు అర్ఎస్ ఉపాద్యాయులు,సిపిఎస్ ఉద్యోగులతో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగమణి,లక్ష్మికాంత్,డిటి ఆకుల రవి,ఎంఈఓ రూపారాణి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ,ఆశా కుమారి,భాస్కర్,శంకర్,వినయ్,రమేష్ ఉపాద్యాయులు, సిపిఎస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఇసుక తరలిస్తే చర్యలు : తహాశీల్దార్

నర్సింహులపేట,డిసెంబర్ 17, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏలాంటి అనుమతులు లేకుండా ఆకేరువాగు నుండి ఇసుకను తరలిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తహాశీల్దార్ నాగరాజు తెలిపారు.మంగళవారం మండలంలోని అకేరువాగు ప్రాంతం జయపురం నుండి ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న 6ట్రాక్టర్లను పట్టుకుని,ఇసుక రవాణా చేస్తున్న ఆకేరువాగులోకి దిగే ప్రదేశంలో కంతకాలు తవ్వించినట్లు తెలిపారు.

## పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాద్యక్షులుగా సత్యనారాయణ

నెల్లికుదురు(దంతాలపల్లి),డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందన మెట్టకోల సత్యనారాయణను ఏకగ్రీవంగా రాష్ట్ర పద్మశాలీసంఘం ఉపాద్యక్షులుగా నియమించినట్లు రాష్ట్రసంఘం అద్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలో ఉపాద్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ...తాము ఆహోర్నిషలు పద్మశాలీల బలోపేతానికి కృషిచేస్తామని,తనకు సహకరించిన సంఘం జిల్లా అద్యక్షులు వేముల వెంకన్న,రాష్ట్ర అద్యక్షులు రాజ్‌కుమార్‌లతోపాటు కులబాందవ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంకం సోమేశ్వర్,కొండబత్తిని జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదువాలి

మరిపెడ,డిసెంబర్17,ప్రభాతవార్త:

విద్యార్థిని విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య అన్నారు. మంగళవారం మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు మంద జయ ఆధ్వర్యంలో 5వేల విలువ చేసే స్లడీ మెటీరియల్‌ను పదొవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదొవ తరగతి విద్యార్థులు సులభంగా పరీక్షలకు సన్నదం కావడానికి స్టడీ మెటీరియల్ ఉపయోగపడుతుందని తద్వారా మంచి ఫలితాలు సాదించవచ్చని అన్నారు. అభ్యసన సామర్థ్యాలు నేర్చుకోవడంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పదొవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాదించేలా చూడాలని ఉపాద్యాయులను కోరారు. సొసైటి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని పాఠశాలలకు సహకారం అందించడానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు కవిత, యాకయ్య, సుధాకర్, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అంబేడ్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ వినతిపత్రం

*గూడూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

గూడూరులో మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న మొండి వైఖరికి నిరసనగా స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. రైతులపై అక్రమ కేసులు పెట్టి వారికి బేడీలు వేసి జైలుకు పంపించడం



అమానుషమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్‌రావు, సురేష్‌నాయక్, ఎల్లయ్య, శ్రీనివాస్, శ్రీహరి, కిషన్, స్టాలిన్, బెజ్జం రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతి కార్మికుల అరెస్టు భాధాకరం

*కేసముద్రం, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి కేసముద్రం, ఇనుగుర్తి మండలాల నుండి వెళుతున్న పంచాయతి కార్మికులను అడ్డుకొని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడం భాధాకరమని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు. గత అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న పంచాయతి కార్మికుల్లో దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల వారే ఉన్నారని, గ్రామాభివృద్దిలో ముఖ్య పాత్ర పోషిస్తున్న పంచాయతి కార్మికుల సమస్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించడం తగదని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు



అనుగుణంగా పంచాయతి కార్మికులకు నెలకు రూ.18వేలు వేతనం చెల్లిస్తూ ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మంగీలాల్, కొమురయ్య, రాములు, ఉమాప్రసాద్, దర్గయ్య, యాకమ్మ, సోమక్క, పార్వతమ్మ, భిక్షం, చందు పాల్గొన్నారు.

## ఏకలవ్య భవన నిర్మాణం కొనసాగించాలి

*గూడూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

గూడూరులో గత సంవత్సరం ఏర్పాటైన ఏకలవ్య గురుకులం కొరకు నూతనంగా చేపట్టిన భవన సముదాయ నిర్మాణాన్ని కొనసాగించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ధనసరి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సుధాకర్‌లు కోరారు. ఈమేరకు మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసారు. గిరిజన విద్యార్థుల విద్యా ప్రయోజనాల దృష్ట్యా గూడూరులో నెలకొల్పిన ఏకలవ్య పాఠశాల భవనసముదాయ నిర్మాణం కొరకు ప్రభుత్వం సేకరించిన స్థలాన్ని నిర్మాణ భాధ్యులకు అప్పగించి పనులు వేగంగా పూర్తయేలా చూడాలని వారు కోరారు. భవన సముదాయ నిర్మాణంలో ఏర్పడుతున్న జాప్యం కారణంగా ఇందుకోరకు మంజూరైన నిధులు మురిగిపోయే ప్రమాదముందని వారు ఆందోళన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితిపై జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులు వెంటనే దృష్టి సారించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేసారు.

## లగచర్ల రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాలు సరికావు

*కొత్తగూడ డిసెంబర్ 17 ప్రభాతవార్త :*

లగచర్ల రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాశవికంగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రం లో బిఆర్ఎస్ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వేణు యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగానికి కాలరాస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదాని, తన అల్లుడి కోసం ఫార్మాసిటి అని ఇండస్ట్రియల్ అంటూ రోజుకో మాట మార్చుతూ గిరిజనుల భూములను భయభ్రాంతులకు గురి చేసి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. భూములు వదులుకోమని మొత్తుకున్న రైతులను జైల్లో పెట్టారని తెలిపారు. రైతు రాజ్యం అని చెప్పుకునే ప్రభుత్వం రైతులకు బేడీలు వేసిందని ఏద్దేవా



చేశారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించిన రేవంత్ ప్రభుత్వానికి లగచర్ల గిరిజన రైతుల ఉసురు తాకుతూందని విమర్శించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వేణు యాదవ్. అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్,రైతు బంధు సమితి కన్వీనర్ భూక్య సంతోష్. మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి. మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ వెంకటేష్. మాజీ సర్పంచ్ బానోత్ కిషన్. సీనియర్ నాయకులు చింత అనిల్. మాలోత్ రావోజీ నాయక్. జిమ్మిడి శ్రీను. బానోత్ అశోక్. బాలకొమూరు. పెండ్లి సాయిలు తదితరులు పాలుగోన్నారు.

## లక్ష్మీనగర్ సమస్యలు పరిష్కరించాలి

*కేసముద్రం, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



పట్టణంలోని లక్ష్మీనగర్ ప్రాంతంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న కోరారు. గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని లక్ష్మీనగర్ ప్రాంతంలో ఆ పార్టీ బృందం మంగళవారం పర్యటించింది. ఏడవ వార్డులో సిసి రోడ్లు నిర్మించాలని, సైడ్ కాలువ ధ్వంసమై మురికి నీరు మధ్యలో నిలిచిపోయి దోమలు వ్యాప్తి చెందడం వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని, వెంటనే ధ్వంసమైన సైడ్ కాలువను బాగు చేయించే విధంగా గ్రామపంచాయతి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఆవాస ప్రాంతంలో పక్కా ఇళ్లులేని పేద కుటుంబాల వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జల్లె జయరాజ్, మార్తినేని పాపారావు, వేల్పుగొండ సావిత్రి, సోమారపు ఎల్లయ్య పాల్గొన్నారు.

## క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

*ప్రభాతవార్త సుబేదారి:*

క్రీడలలో రాణించేలా క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం హనుమకొండ జేఎన్ఎస్ లో చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 జిల్లా స్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలను రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. జిల్లాస్థాయిలో వివిధ క్రీడాంశాలలో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారులు, క్రీడలలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర బడ్జెట్లో రూ. 375 కోట్లను కేటాయించారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు అనేవి సహజమని అన్నారు. క్రీడల్లో పాల్గొని స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభతో హనుమకొండ జిల్లా పేరును నిలబెట్టాలన్నారు. వరంగల్



జిల్లాతోనూ పోటీపడాలన్నారు. వివిధ క్రీడల్లో క్రీడాకారులు రాణించి హనుమకొండ జిల్లా పేరును తెలంగాణ రాష్ట్రంలో మార్మోగేలా తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాగా క్రీడాకారులను మేయర్ తదితరులు పరిచయం చేసున్నారు. హ్యాండ్ బాల్ ఆడి జిల్లా స్థాయి క్రీడా పోటీలను మేయర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా అధికారి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల తనిఖీ చేసిన డీఈవో రవీందర్ రెడ్డి

*కొత్తగూడ డిసెంబర్ 17 ప్రభాత వార్త :*

మండలంలోని పోగుళ్లపల్లి ఎంపీపీఎస్ లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన డీఈవో రవీందర్ రెడ్డి అలాగే మధ్యాహ్న భోజనం వంట విధానం పరిశీలన జెడ్ పి హెచ్ ఎ స్ పోగుళ్లపల్లి లో టాయిలెట్స్ పరిశీలించి బాలురకు, బాలికలకు అదనంగా ఒక్కొక్కటి నిర్మించుటకు ప్రతిపాదన పెట్టమని ఏమ్మీవో కు సూచన చేశారు. పాఠశాలలోని 28 మంది పదవ తరగతి విద్యార్థులు 100 శాతం హాజరు కావటాన్ని డి ఈ వో గారు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. పోగుళ్లపల్లి, కస్తూరిబా గాంధీ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి డి ఈ వో మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. చదివిన అంశాలను స్లిప్ టెస్ట్ ద్వారా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎం వో ఆజాద్ చంద్రశేఖర్, మండల విద్యా శాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, హెచ్ ఎం విష్ణువర్ధన్ రావు, చంద్రయ్య, భాస్కర్, కవిత



## అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 17 ప్రభాతవార్త :*

అర్ధరాత్రి సమయంలో విద్యార్థి నాయకుల ఇంటికి వెళ్లి కేసులు పెడతాం అని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్న పోలీసుల తీరు చాలా దుర్మార్గమని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు మంద్రి మహేష్, ఉడుత గణేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగానికి 30శాతం బడ్జెట్ కేటాయించకుండా ప్రభుత్వ విద్యారంగా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలపై నిరంతరం విద్యార్థుల సమస్యలకై ఉద్యమిస్తున్న విద్యార్థి నాయకులను వేరే విద్యార్థి సంఘం పిలుపులో భాగంగా తప్పుడు సమాచారంతో సంబంధం లేకున్నా మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ చేపడతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా విద్యారంగ సమస్యలకే కొట్లాడుతున్న విద్యార్థి నాయకులను అక్రమ అరెస్ట్ లు చేయడం ప్రజాస్వామ్య పాలనకు విరుద్ధమన్నారు. ఈ అక్రమ అరెస్టులను ప్రజాస్వామికవాదులు మేధావులు ఖండించాలని వారు ఈసందర్భంగా పిలుపునిచ్చారు.



# గ్రామీణ యువత ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్

## రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ



**వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడా ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించి ఒలింపిక్స్ లో పథకాలు సాధించాలనే లక్ష్యంతో సీఎం కప్ ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు. మంగళవారం వరంగల్ వీ సిటీ స్టేడియంలో సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలను మంత్రి శ్రీమతి కొండ సురేఖ వర్చువల్ గా ప్రారంభించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, వర్చువల్ ద్వారా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా గ్రామీణ, పట్టణ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వయంగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం కల్పిస్తూ, బడ్జెట్‌లో క్రీడలకు 375 కోట్ల రూపాయలు కేటాయించిందని మంత్రి అన్నారు. మొత్తం నాలుగు అంచెల్లో(గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్ర) పోటీలు జరుగుతున్నాయని తెలిపారు. వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లోని దాదాపు 6000 మంది క్రీడాకారులకు గ్రామీణ, మండల, మునిసిపల్ స్థాయిల్లో పలుక్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా జిల్లా స్థాయికు ఎంపికైనారని అన్నారు. పారా ఒలింపిక్ క్రీడల్లో జాతీయ పథకాన్ని ఎగరవేసిన దీప్తి జీవన్ జ్యోతిని, జిల్లాకు వన్నె తెచ్చిన మరో ఎంతో మంది క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి, ఏకాగ్రతకు, పోటీ తత్వానికి పెంచడానికి ఉపయోగపడతాయని అన్నారు. క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహ పడొద్దని, ముఖ్యంగా కోచ్ లు ఓడిపోయిన క్రీడాకారులకు మానసిక స్థైర్యం కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని అన్నారు. ఈరోజు నుండి 21 వ తేదీ వరకు వరంగల్ లోని ఓ సిటీ స్టేడియంలో, చింతల్ మైదానంలో 36 క్రీడాంశాల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచి, రాష్ట్ర స్థాయిలో అధిక పతకాలు సాధించి వరంగల్ జిల్లాను అగ్రగామిగా నిలపాలని కోరారు. వర్చువల్ ద్వారా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో రాణిస్తేనే జీవితంలో ఎదుగుతారని అన్నారు. విద్యార్థి రోజూ నడక, పరుగు వ్యాయామం చేస్తేనే ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికై క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాస్ యాదవ్ జిల్లా అధ్యక్షులు వెంకటరమణ కార్యదర్శి ధనరాజ్ పుశు, పీఈటీలు, కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

## - ప్రాధాన్యత కలిగిన రంగాలకు రుణాలు మంజూరు చేయాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకులు తోడ్పాటును అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్లతో (డీసీసీ/డీఎల్ఆర్సీ), అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని రూరల్, సెమీఅర్బన్, అర్బన్‌లలో మొత్తం వివిధ బ్యాంకుల వారీగా 63బ్రాంచ్‌లు ఉండగా, వాటిల్లోని వివిధ రుణాల వారీగా క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు. ఈ క్రమంలో వార్షిక ప్రణాళికకు సంబంధించి ఉన్న 2024-25 సంవత్సరానికి లక్ష్యం రూ.4569.48కోట్లు కాగా, రెండవ త్రైమాసికానికి రూ.2096.98కోట్లతో 45.89శాతం లక్ష్యాలను సాధించామని, వ్యవసాయ రుణాలకు గాను 52.55శాతం, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు 50.06శాతం, ప్రాధాన్యత రంగాలకు 43.13శాతం మంజూరు చేశామని, ఈ సంవత్సరం లక్ష్యం రూ.4045.87కోట్లకు గాను 1745.13కోట్లు ప్రాధాన్యత రంగాలకు మంజూరు చేయగా, ఆ ప్రాధాన్యత రంగాల లక్ష్యం రూ.523.74కోట్లు కాగా, రూ.347.17కోట్లతో 66.29శాతంగా మంజూరు చేశామని ఎల్డీఎం కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మహిళాశక్తి రుణాలు, రైతురుణాల మంజూరులో అలసత్వం వహించరాదని తెలిపారు. అలాగే సైబర్ నేరాలపై బ్యాంకు సిబ్బంది, సీఎఫ్సీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటి నిర్మాణానికి, మహిళాశక్తి లబ్ధిదారుల రుణాల మంజూరును మరింతగా పెంచాలన్నారు. ఎంఎస్ఎంఈ రుణాల మంజూరు, స్వయంసహాయక సంఘాల రుణాల రికవరీలో ప్రత్యేక దృష్టి సారించాలని, పౌల్ట్రీ, మిల్చ్ యానిమల్స్, మదర్‌యూనిట్‌ల ఏర్పాటుపై లబ్ధిదారుల్లో ఎక్కువ ఆవశ్యకత ఉందని, వాటిరుణాల మంజూరుకు, అదే విధంగా కొత్తగా ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయాల్లో, బ్యాంకు పరిసరాలు, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో ఇందిరా క్యాంటీన్‌ల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ సమన్వయ సమావేశంలో డీఆర్డీఏ వసంత, ఆర్బీఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎల్డీఎం శ్రీధర్, డీఏఓ రామారావు నాయక్, వివిధ విభాగాల అధికారులు, వివిధ బ్యాంకుల కంట్రోలర్స్, మేనేజర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో వీధికుక్కలకు వింతవ్యాధి

## -భయాందోళనలో గ్రామస్థులు



**బయ్యారం,డిసెంబర్17,ప్రభాతవార్త:** బయ్యారం మండలకేంద్రంలోని వీది కుక్కలకు వింత వ్యాది సోకడం వల్ల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పాఠశాల విద్యార్థులకు బడికి పంపాలంటే తల్లిదండ్రులో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మద్యకాలంలో చికెన్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయడంతో వాటిని తింటున్న కుక్కలు ఎలర్జితో బాధపడుతూ వింత వ్యాది సోకి గ్రామ వీదుల్లో సంచరిస్తున్నాయి. దీనిపై గ్రామ పంచాయతీ అధికారులు గాని, పశువైద్యులు గాని దృష్టి సారించకపోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి వ్యాది బారిన పడిన కుక్కలను గుర్తించి వారికి సరైన వైద్యం అందించి వాటిని కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు.

# మెనూ ప్రకారం డైట్ ను అందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## సౌకర్యాలపై సంతృప్తి



**చిట్యాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** మెనూ ప్రకారం విద్యార్థినీలకు డైట్ అందించి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అందుతున్న వసతులు, విద్యార్థుల ఆహార మెనూ, వంట గది, స్టోర్ రూం, డైనింగ్ హాల్ లను, విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థినీల కోసం ఒడితల పీహెచ్ సీ ఆధ్వర్యంలో చేపట్టిన హెల్త్ క్యాంపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు



పెంచిన నేపథ్యంలో కామన్ డైట్ మెనూని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్‌బ్యాక్ తీసుకుని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. రోజు వారి గా అందించే డైట్ వివరాల ఫ్లెక్సీ ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువు పై ప్రత్యేక నిఘా కనబరచాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలన్నింటిలో ఒకే మెను అమలు అవుతుందని చెప్పారు. వాటి అమలు కోసం నిరంతరం తనిఖీలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని చెప్పారు. గురుకుల పాఠశాల, కళాశాల అంతా కలియ తిరిగి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఇదే వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్, తహసిల్దార్ హేమ , ఎంపీడీవో, ఎంపీ ఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఆర్ ఐ రాజు, ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# జిల్లాలో సజావుగా జరిగిన గ్రూప్-2 పరీక్ష

## కట్టుదిట్టమైన భద్రత నడుమ జవాబుపత్రాల తరలింపు

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లాలో రెండురోజులపాటు జరిగిన గ్రూప్-2 పరీక్షలు సజావుగా జరిగాయని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచిన ఓఎంఆర్ జవాబుపత్రాలను పోలీసుల పర్యవేక్షణలో ప్రభుత్వ వాహనంలోకి ఎక్కించి సీల్‌వేసి కట్టుదిట్టమైన భద్రత చర్యల నడుమ అత్యంత జాగ్రత్తగా హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయానికి తరలించారు. ఈకార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపిరాం, ఏసీపీ పార్థసారథి, రీజనల్ కోఆర్డినేటర్ నర్సయ్య, టీజీపీఎస్సీ రూట్ అధికారులు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఇతర సంబంధిత అధికారులు, పోలీసులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వాలి

**-సిపిఎం మండల కార్యదర్శి కొండ ఉప్పలయ్య**

*మరిపెడ,డిసెంబర్17,ప్రభాతవార్త:*



అర్హులైన పేదలందరికి రేషన్‌కార్డులు ఇచ్చి 14రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని సిపిఎం మరిపెడ మండల నాయకులు కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వీరారం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10ఏళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇవ్వకపోవడంతో కార్డులేని వారు విపరీతంగా పెరిగిపోయారని అన్నారు. రేషన్‌కార్డులు లేకపోవడంతో సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. గ్రామాల్లో సమస్యలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ప్రభుత్వం చొరవ తీసుకొన్ని ఇచ్చిన ఆరు గ్యారెంటిలు క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, పున్నయ్య, లచ్చయ్య, మంగయ్య, వెంకన్న, రాధిక, మానస, మహేశ్వరి, సోమయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## పేదల గుడిసెలకు పట్టాలివ్వాలి

*కురవి,డిసెంబర్17,ప్రభాతవార్త:*




ప్రభుత్వ స్థలాల్లో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గుడిసెవాసులతో కలసి ప్రదర్శనగా తహశీల్దారు కార్యాలయం వరకు వెళ్లి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా రేషన్‌కార్డులు జారీ చేయకుండా తత్సారం చేయడం వలన పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని సంక్షేమ పథకాలకు దూరమైయ్యారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్నారని వారందరికి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కారణం రాజన్న, బుర్ర సమ్మయ్య, రమేష్, సారయ్య, సత్యనారాయణ, యాకయ్య, రుక్మిణి, సరస్వతి, నాగమణి, రాధ, విజయ, రమణమ్మ, వాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీచేసిన జిల్లా వైద్యాధికారి

*రఘునాథపల్లి, డిసెంబరు17 ప్రభాతవార్త :*

మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మల్లిఖార్జున్‌రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సీలో వైద్య సిబ్బంది పని తీరును రోగులను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సీలో నార్మల్ డెలివరీ అయిన మహిళను సిబ్బంది అందిస్తున్న వైద్యసేవలపై డిఎంహెచ్ఓ అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేస్తు సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో పిహెచ్‌సీ వైద్యాధికారి కమలహాసన్, సీనియర్ అసిస్టెంట్ వికారుద్దీన్, సూపర్వైజర్ సులోచన, స్టాఫ్ నర్స్ సునీత తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ పనుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ఎంపివో

*నల్లబెల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



పారిశుద్ధ్య పనుల పట్ల ఎంపివో నిర్లక్ష్యం వహరిస్తున్నారని పలు ప్రజా సంఘాల నాయకులు చెత్తలో కూర్చొని నిరసన తెలిపారు. నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో రోడ్డుకు ఇరువైపులా ఉదయం 10:30 నిమిషాలు కావస్తున్న నల్లబెల్లి గ్రామపంచాయతీ రోడ్డుకు ఇరువైపులా పారిశుద్ధ్య పనులు చేయకపోవడంతో చెత్తలో కూర్చొని నిరసన తెలియజేశారు. అనంతరం ప్రజాసంఘాల నాయకులు బొట్ల నరేష్, అడ్డ రాజు, బొమ్మకంటి అనిల్ మాట్లాడుతూ గ్రామంలోని చెత్తాచెదారం లేకుండా పారిశుద్ధ్య పనులు నిరంతరం పర్యవేక్షణల చేసి గ్రామ పంచాయతీ అభివృద్ధిఖి కృషిచేసిన మండల పంచాయతీ అధికారి గ్రామ కార్యదర్శి రోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారంతో గ్రామం మొత్తం పారిశుద్ధ్య పనులతో లోపించింది. ఇట్టి విషయంలో సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పారిశుద్ధ పనుల పట్ల నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకొని, గత నాలుగు నెలల నుండి గ్రామ గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు విడుదల చేసి వారిని ఆదుకోవాల్సిందిగా ఉన్నత అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మేకల తిరుపతి, సిద్దు, నరేష్, సాల్మెల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కళను సాకారం చేయడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం


*జనగామ టౌన్, డిసెంబరు17 ప్రభాతవార్త :*



పేదల సొంతింటి కళను సాకారం చేయడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం అని 17వార్డు కౌన్సిలర్ జక్కుల అనితా వేణుమాధవ్ అన్నారు. జనగామ పట్టణంలోని 17వార్డులో స్పెషల్ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ జక్కుల అనితా వేణుమాధవ్ ప్రజాపాలనలో వచ్చిన జాబితా ప్రకారం ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండి.కమాలుద్దిన్, బేజాడి కేశవులు, కందుల చంద్రకళ, కేమిడి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న గిరిజన యువకుడు

*చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు కొర్ర తండాకు చెందిన గిరిజన యువకుడు కొర్ర బాలు డాక్టరేట్ అందుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ దన్‌బాద్‌లో డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఆప్టిమైజేషన్ అండ్ ఎలక్ట్రికల్ వేహికిల్ అనే అంశంపై పరిశోధనలు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు పరిశోధనలు పూర్తయిన అనంతరం ఐఐటిలో మాస్టర్ అండ్ డాక్టరేట్ పట్టా అందుకోవడం జరిగిందన్నారు. గిరిజన యువకుడికి డాక్టరేట్ రావడం పట్ల స్థానికులు, కుటుంబ బందువులు, స్నేహితులు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. తండాకు చెందిన కొర్ర పూలమ్మ చక్రునాయక్‌ల కుమారుడు బాలు మారుమూల తండా నుండి ఇలా జాతీయ స్థాయిలో డాక్టరేట్ అందుకొని ఆదర్శంగా నిలిచాడన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతిని విజయవంతం చేయండి

*నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



జనవరి 3వ తేదిన పరకాలలో జరిగే సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.జగదీశ్వర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని జయలక్ష్మి కూడలిలో పాకాల సెంటర్లో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి చదువుల తల్లి సావిత్రిబాయిపూలే అని ఈ రోజు సమాజంలో సగం సంఖ్యలో ఉన్న మహిళలు చదువుకోవడానికి కారణం అమ్మ సావిత్రిబాయి పూలే అని ఆమె యొక్క జన్మదిన్నా పండగల నిర్వహించడం మన యొక్క విద్య అభివృద్ధికి సాంకేతమని, పరకాలలో జరిగే కార్యక్రమానికి విద్యాభిమానులు అంబేద్కర్ లిస్టులు, స్వేరోస్, ప్రజా సంఘాల నాయకులు రాజ్యాంగ అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మ ఒడి సుభద్ర శ్యామల, జిల్లా నాయకులు బొచ్చు రాజు, జోనల్ నాయకులు రఘుపతి, జిల్లా నాయకులు వినయ్, చంద్ర, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి మెపా సహాయం

*నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



మండలంలోని కమ్మపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మేకల సమ్మక్క మృతిచెందగా విషయం తెలుసుకున్న మెపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ దాతల సహకారంతో 50 కిలోల బియ్యం అందజేశారు. మృతి పట్ల వారు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, దాతలు జ్యోతి, తాళ్ల రవీందర్, పులి సాంబశివుడు, పాండవుల రవీందర్, మధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థులు

*చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

సిఎం బేస్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం జయ తెలిపారు. వరంగల్ ఓసిటి చింతల్ గ్రౌండ్‌లో జరిగిన వరంగల్ జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీలలో పాఠశాల 9వ తరగతి విద్యార్థులు డి.అక్షిత, డి.జస్వంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ఈ నెల 18, 19, 20, 21న హైదరాబాద్ గచ్చిబౌలిలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు అక్షిత, జస్వంత్, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నలను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిళి, జి.సుందర్, కే.మాధవి, వర్దెల్లి సతీష్‌కుమార్, రమాదేవి, హంద కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జావెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

*నెక్కొండ, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

నెక్కొండకు చెందిన దాసరి శ్రీనివాస్ శ్రీలత దంపతుల ఏకైక కుమార్తె అక్షర సారీ ఫంక్షన్‌కు పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయనతో పాటు నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఎండి. అన్వర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల తుది జాబిత ప్రదర్శన

*దుగ్గొండి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను ఎంపిడివో డా.లెక్కల అరుందతి మంగళవారం ప్రదర్శించారు. మండల పరిషత్ కార్యాలయంలో జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 34 గ్రామపంచాయతీల 282 వార్డులు 36783 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అన్ని గ్రామ పంచాయతీ తుది జాబిత ప్రదర్శన జరిగిందన్నారు. సూపరిండెంట్ రవికుమార్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ఆర్టీసి ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన

*నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



ఆర్టీసి ఉద్యోగులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సైబర్ సెక్యూరిటీ అవర్నెస్ ఐ.రాజేంద్రప్రసాద్(హైదరాబాద్) డిపో ఉద్యోగులకు సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి. వాటిపట్ల మనము ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే పలు అంశాలపై వివరంచారు. ఎవరికి ఓటీపీ చెప్పినా గంటలో వెంటనే 1930, 100కి ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమాలో నర్సంపేట ట్రైనీ ఎస్ఐ రోహిత్, డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని,, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఐటీని అభివృద్ధి చేస్తాం

### రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

*కాటారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



హైదరాబాద్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఐటీ అభివృద్ధి అంశంపై మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో మాట్లాడారు. రాష్ట్రంలో కొత్త పెట్టుబడులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి టెక్నాలజీలపై కొత్త ఆలోచనలతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. నూతన ఐటీ పార్కులు, డేటా సెంటర్ల ఏర్పాటుకు పెద్దపీట వేసి కార్యాచరణ రూపొందించామని వివరించారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరం.

*చిట్యాల డిసెంబర్ 17 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోనిసాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కళాశాలలో గత వారం రోజులపాటు నిర్వహించిన క్రీడా శిక్షణ శిబిరం మంగళవారంతో ముగిసింది. 10 వ జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ క్రీడలలో భాగంగా. ఆయా క్రీడలకు 10 వ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక చేయబడిన 15 గురుకుల పాఠశాలలకు చెందిన బాలికల కు శిక్షణ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి తెలిపారు ఈ శిబిరంలో ఖోఖో, వాలీబాల్, చెస్, క్యారమ్ క్రీడలలో శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. శిక్షణ పొందిన విద్యార్థినీలు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రంగారెడ్డి జిల్లా కమ్మదానం లో జరిగే 10 వ రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారన్నారని చెప్పారు. శిక్షణ శిబిరంలో కొమరం భీం, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన 52 మంది విద్యార్థినిలు శిక్షణ పొందినట్లు చెప్పారు.ఈ శిబిరంలో పి ఈ టి, కె, శారద పి డి ఎం, వెన్నెల ములుగు పి ఈ టి, జి. శ్రీలత క్రీడాకారులు పాల్గొన్నారు.

# రైతుల భూములు సిమెంట్ కంపెని పాలు

**ఎస్సీ, ఎస్టీల భూములు అన్యాక్రాంతం**

**2008లో మంత్రి అనుచరుల పేరిట దొంగ పట్టాలు**

**ఈ నెల 10న దక్కన్ సిమెంట్ కంపనీకి బదలాయింపు**

**బాధిత రైతులకు తిరిగి రిజిష్ట్రేషన్ చేసే వరకు పోరాడుతం**

**పలిమెల మరో లగచర్లగా మారుతుందని హెచ్చరిక**

**మాజీ ఎమ్మెల్యే, మంథని బీఆర్ఎస్ ఇంచార్జ్ పుట్ట మధూకర్**

*పలిమెల, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

మంత్రి శ్రీధర్‌బాబు తన తమ్ముడు శ్రీనుబాబుకు దక్కన్ సిమెంట్ కంపనీలో వాటాల కోసం మారుమూల పలిమెల రైతుల భూములను అన్యాక్రాంతం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంగళవారం పలిమెల మండలంలోని బాధిత రైతుల భూములను సందర్శించిన ఆయన ఆక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత రైతులతో కలిసి మాట్లాడారు. పలిమెల మండలంలోని బోడాయిగూడెం, పంకెన, పలిమెలకు సంబంధించిన సుమారు 300 మంది రైతులు తాత తండ్రుల నుండి కాస్తులో



ఉండి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న భూములు శ్రీధర్‌బాబు అనుచరులైన వనం రాంచందర్‌రావు, చొప్పరి సదానందం, రొద్ద బాపు, బండారి సదానందం, బొల్లెపల్లి వెంకటస్వామిగౌడ్, తాటి గోపాల్‌గౌడ్, పులి రాజేశం, తుల్సెగారి తిరుపతి పటేల్, పున్నం మధూకర్‌రెడ్డి, చల్ల జక్కిరెడ్డితో పాటు మరికొంత మంది పేరిట 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీధర్‌బాబు విప్‌గా ఉన్న సమయంలో 300 ఎకరాల వరకు మహ్మద్ కమాలుద్దీన్ అనే వ్యక్తి ద్వారా మంథని రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు గెలిచి పరిశ్రమల మంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత తన అనుచరుల పేరిట ఉన్న భూములను సుమారు 200 ఎకరాల వరకు ఈ నెల 10వ తేదీన దక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కంపనీ పేరు మీదకు మార్పించారనీ అన్నారు. ప్రతిగా దక్కన్ సిమెంట్ కంపనీలో ఆయన సోదరుడు శ్రీనుబాబుకు 50 శాతం వాటా ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. తన తమ్మునికి సిమెంట్ కంపనీలో వాటా కోసం ఎస్సీ, ఎస్టీ రైతుల భూములను లాగేసుకోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బాధిత రైతులను పోలీసులతో బెదిరించి సదరు భూములను సిమెంట్ కంపనీకి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, సిమెంట్ కంపనీ పేరిట రిజిస్ట్రేషన్ చేసిన భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే పలిమెల మరో లగచర్ల అవుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పరిశ్రమల మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాడని ప్రజలు ఆశిస్తే ఈయన మాత్రం ఉన్న భూములకు ఎసరు పెట్టాడని విమర్శించారు. ఒక్క వ్యక్తి 2008లో 300 ఎకరాలు ఎలా రిజిస్ట్రేషన్ చేశాడని, అసలు ఆ భూములకు కమాలుద్దీన్ వారసుడకే కాదని మంత్రి శ్రీధర్‌బాబే విప్‌గా ఉన్న సమయంలో అధికార దుర్వినియోగం ద్వారా సాగు చేసుకుంటున్న రైతులకు చెందాల్సిన సీలింగ్ భూములను తన అనుచరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడని, ఇప్పుడు మంత్రిగా తన అనుచరుల పేరిట ఉన్న భూములను దక్కన్ సిమెంట్ కంపనీకి బదలాయించి బదులుగా తన తమ్మునికి వాటాలు దక్కించుకున్నాడని తెలిపారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేసి మరో భూపోరాటం సాగించక తప్పదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో పలిమెల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, కాటారం, మహదేవ్‌పూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, లింగపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి, నాయకులు అంకరి ప్రకాష్, రామిళ్ళ కిరణ్, నరివెద్ది శ్రీనివాస్, జక్కు,శ్రావణ్, దుర్గారావు, రాజబాపు, కొండపర్తి రవి, గాలి సడవలి, సమ్మయ్య, కుమ్మరి సారయ్య, రాజబాబు, పలిమెల పంకెన గ్రామపంచాయతీ ప్రజలు, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

### బిజెపి జిల్లా ఎన్నికల అధికారి రమేష్.

*చిట్యాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త :*

త్వరలో జరగబోయే స్థానికల సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం గెలుచుకొని బిజెపి పార్టీ సత్తా చాటాలని ఆ పార్టీ జిల్లా అధికారి కడగంటి రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా ఎన్నికల అధికారి కడగంటి రమేష్ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారని , దీంతో పార్టీకి గ్రామీణ స్థాయి నుండి నియోజకవర్గాల వరకు ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి , పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. బూత్ కమిటీలతోనే, పార్టీని విస్తృతపరచడం సాధ్యమవుతుందని చెప్పారు. బూత్ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో బిజెపి జిల్లా సభ్యత్వ నమోదు ప్రముక్ జన్నె మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాయిని శ్రీనివాస్, ఓబీసీ జిల్లా కార్యదర్శి వల్లాల ప్రవీణ్, శక్తి కేంద్ర ఇన్చార్జి సుదగాని శ్రీనివాస్, చింతల రాజేందర్, బూత్ అధ్యక్షుడు ర్యాకం శ్రావణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం నిర్మించాలి

*టేకుమట్ల డిసెంబర్ 17 ప్రభాతవార్త:*

టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి అంగన్వాడి రెండవ కేంద్రానికి సొంత భవనం నిర్మించాలని. మంగళవారం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ. శిధిలా వ్యవస్థలో ఉన్న రేకుల షెడ్డులో నుంచి అంగన్వాడి కేంద్రాన్ని తక్షణమే మారువాలని అన్ని వసతులున్న బిల్డింగులోకి అంగన్వాడి కేంద్రాన్ని మార్చాలని వారు డిమాండ్ చేశారు. గర్భిణి, బాలింతలకు, చిన్నపిల్లలకు సక్రమమైన పౌష్టికాహారాన్ని అందించాలి, ఆట వస్తువులు అందించాలని తాసిల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ,ఎమ్మెస్ ఎఫ్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి మండల అధ్యక్షులుగా నరేష్

*చిట్యాల డిసెంబర్ 17 ప్రభాతవార్త :*

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) చిట్యాల మండల అధ్యక్షుడిగా మండలంలోని నవాబుపేటకి చెందిన వలబోజు నరేష్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు దుంద్ర కుమార్ యాదవ్ మంగళవారం తెలిపారు. ప్రతి పౌరుడు తమకున్న బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నించడం అనేది సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. విద్యావంతులు, మేధావులు, అన్ని రంగాల ప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం చిట్యాల మండల నూతన అధ్యక్షులు వలబోజు నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించడంపై జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీలో పోలింగ్ బూత్ అధ్యక్షులు, కమిటీలు కీలకం

ప్రభాతవార్త సుబేదారి:

కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు చేరవేయడంలో అదే విధంగా, ఎంపి, ఎమ్మెల్యే మరియు ప్రతి ఎన్నికల్లో కూడా పోలింగ్ బూత్ అధ్యక్షులు కీలకంగా వ్యవహరించాలి అని.. వారు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ బూత్ కమిటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్యకర్తలకు భవిష్యత్తులో పార్టీ మంచి ప్రాధాన్యత ఇస్తుంది బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి గారు అన్నారు. బిజెపి సంఘటన పర్వం 2024 లో జరుగుతున్న సంస్థగత ఎన్నికలలో భాగంగా ఈ రోజు హనుమకొండ హంటర్ రోడ్ లోని బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31 డివిజన్ కి చెందిన 112, 113, 118వ పోలింగ్ బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు.



అనంతరం నూతనంగా ఎన్నికైన బూత్ అధ్యక్షులను రావు పద్మ రెడ్డి గారు మరియు నాయకులు శాలువ కప్పి సత్కరించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు కొలను సంతోష్ రెడ్డి, దొంతి దేవేందర్ రెడ్డి, రావు అమరేందర్ రెడ్డి, నర్మెట్ట శ్రీనివాస్, గాదె రాంబాబు, హరీష్, నిఖిల్, శోభన్, మధు, సంపత్ రెడ్డి, ధనలక్ష్మి, వాణి, ఉషా, తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రభాతవార్త సుబేదారి:

బుధవారం రోజు ఉదయం హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో పబ్లిక్ గార్డెన్ సమీపంలో గల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు ఈ కార్యక్రమం బుధవారం రోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రంథాలయంలోని పాఠకులు సిబ్బంది పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాల్సిందిగా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్ల ఒ ప్రకటనలో తెలియజేశారు

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అబ్జార్సన్ చేయాలని ధర్నా

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 17 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని అందర్నీ రెగ్యులర్ చేయాలని మంగళవారం తెలంగాణ ఉన్నత విద్యామండలి భవనం ముందు ధర్నా చేశారు. ఈసందర్భంగా తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్, వర్కింగ్ చైర్మన్ డాక్టర్ రామేశ్వరరావు, డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ తక్షణమే విశ్వవిద్యాయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ అబ్జార్సన్ చేయాలని యూనివర్సిటీ చట్టాన్ని మార్చి కాంట్రాక్ట్ అధ్యాపకులు న్యాయం చేసిన తర్వాతనే నోటిఫికేషన్‌కు వెళ్లాలని ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ చట్టాన్ని మార్చి తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీ చట్టాన్ని తీసుకొచ్చి అందులో అబ్జార్సన్‌ని పెట్టి యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులకు న్యాయంచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా "యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకు ఐక్యత



వర్ధిల్లాలని" యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ అబ్జార్సన్ చేయాలని" నినాదాలు చేశారు. వివిధ డిమాండ్లను సంబంధించి ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణరెడ్డిని, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం నుకలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ కోచైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఉదయ్, హర్షిత, ఆదిత్యమూర్తి, కవిత, భరత్, రాధిక, కాళీకృష్ణ, కళ్యాణి, శృతి, పద్మశ్రీ, శిరీష, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎడ్‌సెట్ కన్వీనర్‌గా ఆచార్య వెంకటరామిరెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 17 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఆచార్య బి. వెంకటరామిరెడ్డి ని తెలంగాణ ఎడ్‌సెట్ కన్వీనర్‌గా నియమిస్తూ తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యదర్శి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## పద్మశాలి సంఘ ఆర్థికాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తా

సంగెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ ఆర్థికాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తానని




తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందకట్ల నరహరి అన్నారు. ఇటీవల తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా కందకట్ల నరహరి ఎన్నికైన సందర్భంగా మంగళవారం రోజున సికింద్రాబాద్‌లోని హరిహర భవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా రాష్ట్ర మెజిస్ట్రేట్ నామాల అశోక్, రాష్ట్ర పద్మశాలి సంఘ అధ్యక్షులు వాకాటి రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ముందుగా పద్మశాలి రాష్ట్ర అధికార ప్రతినిధిగా కందకట్ల నరహరితో మెజిస్ట్రేట్ అశోక్ ప్రమాణ స్వీకారం చేయించగా రాష్ట్ర అధ్యక్షులు వి.రాజ్‌కుమార్ కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం రాష్ట్ర కమిటీతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కందకట్ల నరహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నాకు ఇంతటి కీలకమైన బాధ్యత నాపై పెట్టినందుకు రాష్ట్ర కమిటీకి నేను కృతజ్ఞుతుడై ఉంటానని రాష్ట్ర కమిటీకి నేను శిరస్సు వంచి అభినందనలు తెలియజేస్తున్నాని ఆయన గద్గత స్వరంతో ఆనందబాష్పాలతో సంతోషాన్ని వ్యక్తపరిచారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘానికి మీరు నాకిచ్చిన బాధ్యతను నేను ఒక సవాల్‌గా తీసుకుంటానని రాష్ట్ర పద్మశాలి సంఘం కులస్తుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతూ చిత్తశుద్ధితో పూర్తి సామర్థ్యంతో నా ఛాయ శక్తులు కృషి చేస్తానని బాధ్యతాయుతంగా సేవ చేస్తూ నాకిచ్చిన పదవికి న్యాయం చేకూరుస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో పద్మశాలిలు గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అందుకు అందరి సహకారంతో ముందుకు వెళదామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి మాజీ అధ్యక్షులు ఈగ మల్లేషం, వరంగల్ జిల్లా పద్మశాలి అధ్యక్షులు బాల్నె శరత్‌బాబు, కార్యవర్గ సభ్యులు కొంతం వేణుగోపాల్, అనుమాండ్ల జనార్దన్, కార్యదర్శులు బిట్ల రామకృష్ణ, భూర ప్రకాష్ తదితర మాజీ ప్రజాప్రతినిధులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

## -బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు

సంగెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటి మాజీ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫార్మ కంపెనీల కోసం లగచర్లలో భూమి ఇవ్వాలని, రైతులను ఒత్తిడి చేయడంతో అందుకు రైతులు నిరాకరించడంలో జరిగిన సంఘటనపై గిరిజనుల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి జైలులో నిర్బంధించినందుకు మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం పరకాల నియోజకవర్గంలోని ఆయా మండలాలతో పాటు సంగెం మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పి.సారంగపాణి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి నిమ్మగడ్డ వెంకటేశ్వరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ ఫార్మకంపెనీల కోసం లగచర్ల రైతులు మా పంట భూములను మేము ఇవ్వలేమని అధికారులను ప్రాధేయపడుతూ మా పొట్టన కొట్టవద్దంటూ వారిని వేడుకున్నారని అందుకు అధికారులు ససేమీర ఒప్పుకోక పోవడంతో దీనిపై ప్రతిఘటించిన పాపానికి గిరిజన, బడుగు, బలహీన వర్గాల రైతులను నిర్బంధించడం ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పారాకాష్ట అని ఆయన ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రైతులు భూములు ఇవ్వమన్నందుకే వారిపై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి వారిపై థార్డ్ డిగ్రీ ప్రయోగించడం ఎంత వరకు సమంజసమని ఆయన తమ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్త శుద్ధి ఉంటే ఆయన ఒక రైతు బాంధవుడిలా రైతులపై



పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి జైలులో నిర్బంధించిన రైతులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, వరంగల్ జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దూప సమ్మయ్యయాదవ్, మాజీ సర్పంచ్‌లు పులుగూరు సాగర్‌రెడ్డి, గుండేటి బాబు, దొనకల రమ శ్రీనివాస్, వాసం రజిత సాంబయ్య, మాజీ ఎంపిటిసి రంగరాజు నర్సింహస్వామి, నాయకులు రంగరాజు శ్యామ్‌సుందర్, పురుషోత్తమరెడ్డి, బానోతు కిషన్‌నాయక్, బానోతు రవినాయక్, ఇటుకాల లక్ష్మణరావు, ముత్యాల సుధాకర్, ఆయా గ్రామ పార్టీల అధ్యక్షులు కార్యకర్తలు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో జోరుగా సాగుతున్న ఇసుక దందా.

టేకుమట్ల డిసెంబర్ 17 ప్రభాతవార్త:

టేకుమట్ల, మొగుళ్ళపల్లి, చిట్యాల మండలాలలో ఇసుక దందా విచ్చలవిడిగా నడుస్తున్న. పట్టించుకోని రెవిన్యూ, మైనింగ్ అధికారులు అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మారెపల్లి మల్లేష్ మాట్లాడుతూ టేకుమట్ల మండలంలోని కలికోట గ్రామంలో, ఏం పేడు, వెంకట్రావుపల్లి, బోర్నపల్లి చలి వాగు పరివాహిక ప్రాంతాల్లో, మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు చలి వాగు పరివాహక ప్రాంతాలలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. పరకాల, శాయంపేట, హనుమకొండ ప్రాంతాలకు రేగొండ మండలంలోని కొంతమంది వ్యక్తులు వాళ్ళ డాక్యర్ల కుండా ఇక్కడి నుండి ఇసుక తరలిస్తున్న ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదు కలికోట చలివాగు ఒడ్డుకు ఇసుకను దంపు చేసి లారీలలో తరలిస్తున్న స్థానిక ఏ అధికారి పట్టిం చుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రామ్ రామచంద్ర మాదిగ, సిపిఐ ఎమ్మెల్ జిల్లా కమిటీ గంధం శంకర్, మండల కార్యదర్శి ఆకునూరు జగన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

